# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 37 | శుక్రవారం 07-02-2025 | పేజీలు : 12 | వెల-6




## ధరల పర్యవేక్షణపై ఏపీ మంత్రుల కమిటీ సమావేశం...

**మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశం**

**హాజరైన ఆర్థిక, వ్యవసాయ, ఆరోగ్య శాఖ మంత్రులు**

**మార్కెట్ ధరలు, ద్రవ్యోల్బణం నివారణకు చర్యలపై చర్చ**

**అధికారులకు దిశానిర్దేశం**




రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ధరల పర్యవేక్షణపై మంత్రుల కమిటీ సమావేశం జరిగింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మార్కెట్ ధరలపై నిత్యం పర్యవేక్షణ, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు, మిల్లెట్ల (తృణధాన్యాలు) ప్రోత్సాహం, ప్రస్తుత మార్కెట్ లో ధరల పరిస్థితిని సమీక్షించారు.



# అక్రమాల లెక్క తేలేనా..?

**ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రక్షాళన**

**ఫర్నిచర్ మాయంపై కమిటీ**

**మహిళా ఉద్యోగిని బలి చేసే ప్రయత్నం?**

**కొనుగోలు చేసింది ఎవరు?..**

**బడ్జెట్ కేటాయించింది ఎవరు?**

భీమవరంఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు

వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రతిష్ట మసకబారింది. పనితీరులో రికార్డులు నెలకొల్పినా పరిపాల నలో అవకతవకలు మచ్చగా మిగిలాయి. కోటి రూపాయల విలువైన ఫర్నిచర్ వ్యవహారంపై అధికారులు లెక్క తేల్చడానికి సిద్ధమయ్యారు. రికార్డు అసిస్టెంట్ స్థాయిలో ఓ మహిళా ఉద్యోగిని స్టోర్ రూమ్‌కు బాధ్యత వహించారు. ఇటీవల ఆమె బదిలీపై వేరే విభాగానికి వెళ్లారు. కొత్తగా స్టోర్‌కు బదిలీ అయిన ఉద్యోగి తనకు ఫర్నీచర్ మొత్తం క్షేత్రస్థాయిలో అప్పగిస్తేనే బాధ్యతలు తీసుకుంటానని స్పష్టం చేశారు. దాంతో ప్రతి విభాగానికి వెళ్లి పరిశీలించారు. రికార్డుల్లో ఉన్న వివరాలకు, కార్యాలయాల్లో ఫర్నిచర్‌కు పొంతన లేదు.

-మిగతా2లో

**ఉద్యాన విశ్వవిద్యాలయంలో సుదీర్ఘకాలం ఇన్‌చార్జ్ అధికారులే ఉన్నారు. కేంద్ర నిధులతో ప్రాజెక్టులు, పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేశారు. విశ్వవిద్యాలయ పరిధిలో 26 కొత్త వంగడాలు ఒకేసారి విడుదల చేసి రికార్డు నెలకొల్పారు. అటువంటి విశ్వవిద్యాలయంలో ఫర్నిచర్ వ్యవహారంపై రచ్చ సాగుతోంది. దాదాపు కోటి రూపాయల ఫర్నిచర్ మాయం కావడం చర్చనీయాంశంగా మారింది.**

## మంత్రులు స్లోగా ఉంటే కుదరదు... ఎవరినీ ఉపేక్షించను: సీఎం చంద్రబాబు

**ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం**

**అనంతరం మంత్రులతో మాట్లాడిన చంద్రబాబు**

**తొలి ఆరు నెలలు మంత్రులను పట్టించుకోలేదని వెల్లడి**

**మంత్రులు ఇక గేర్లు మార్చాల్సిందేనని స్పష్టీకరణ**



ఏపీ క్యాబినెట్ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో మాట్లాడారు. మంత్రుల పనితీరు మెరుగుపడాలని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి 6 నెలలు రాష్ట్రాన్ని చక్కదిద్దుకోవడంపైనే దృష్టి కేంద్రీకరించానని, మంత్రుల పనితీరు గురించి పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. కానీ ఇకపై మంత్రుల పనితీరుపై ఫోకస్ పెడతానని, ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మంత్రులు నిదానంగా ఉంటే కుదరదని, గేర్లు మార్చి ముందుకు వెళ్లాలని అన్నారు. మంత్రుల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు.

# పరపతి పాయే..!

**నిరర్థక ఆస్తులుగా చేర్చిన బ్యాంకులు**

**లబ్ధిదారులపై ఒత్తిళ్లు.. వాయిదాలు చెల్లించాలంటూ ఫోన్‌లు**

**లబోదిబోమంటున్న బాధితులు**

**జగన్ హయాంలో పట్టించుకోని ప్రభుత్వం**

**నిధులు దారి మళ్లింపు.. కాంట్రాక్టర్లకు బకాయిలు**



భీమవరం ఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు

గత టీడీపీ హయాంలో గుర్తించిన లబ్ధిదారులను వైసీపీ ప్రభుత్వం తొలగించింది. నాలుగు పట్టణాల్లోనూ లబ్ధిదారుల జాబితాను వడిబోసింది. 2,500 మందిని తొలగించింది. కొత్త వారికి అవకాశం కల్పించింది. లబ్ధిదారులు తమ వంతుగా చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇవ్వలేదు. ఇప్పటికీ మున్సిపాలిటీల చుట్టూ వారంతా తిరుగుతున్నారు.

ప్రభుత్వానికే లబ్ధిదారుల సొమ్ము చెల్లించామంటూ మున్సిపాలిటీలు స్పష్టం చేస్తున్నాయి. ఇలా అనర్హులుగా గుర్తించి జిల్లాలో వందల మందిని గత వైసీపీ ప్రభుత్వం దొంగ దెబ్బ తీసింది.

## భీమవరంలో లక్ష్మి అనే మహిళకు

అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇల్లు కేటాయించారు. వైసీపీ హయాంలో రుణం మంజూరుచేశారు. అయితే ఇల్లు అప్పగించలేదు. కాని, బ్యాంకు నుంచి మాత్రం వాయిదాలు చెల్లించాలంటూ ఫోన్‌లు వస్తున్నాయి. ఇల్లు అప్పగించకుండా రుణం ఎలా చెల్లిస్తామంటూ చెబుతున్నా బ్యాంకు అధికారులు వినడం లేదు. అవసరానికి బంగారు ఆభరణాలు తాకట్టుపెట్టి రుణం తీసుకుందామని వెళితే ఇవ్వలేదు. ఏ బ్యాంకుకు వెళ్లినా అప్పు దొరకలేదు. ఇంటి రుణం చెల్లిస్తేనే ఇతర లోన్‌లు ఇస్తామంటూ స్పష్టం చేస్తున్నాయి. ఇలా బ్యాంకుల వద్ద లక్ష్మి పరపతి కోల్పోయారు.

వివరాలు 2లో



## దేశ వ్యాప్తంగా

# కులగణన చేయాలె

**పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి**

ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలి

కేంద్రం బడ్జెట్ లో 51 వేల కోట్లు ఇవ్వాలె

బీజేపీ ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్

జాతీయ స్థాయిలో మొదలైన చర్చ

తెలంగాణ నందిపత్రిక

కులగణనపై జాతీయ స్థాయిలో చర్చ మొదలైంది. తెలంగాణలో చేపట్టిన బీసీ కులగణన సర్వే వివాదాస్పదంగా మారిన తరుణంలో ఎన్డీఏ కూటమి ఎంపీలు ఢిల్లీలోని ఏపీ భవన్ లో జాతీయ ఓబీసీ సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా

# బీసీలు భళా!

**రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో కోటాకు మించి ప్రాతినిధ్యం**

**పంచాయతీ, ఎంపీటీసీల్లో 33% జడ్పీటీసీల్లో 38.4%**

**ఎస్టీ తండాలు, పెసా గ్రామాలను తీసేస్తే ఇంకా ఎక్కువ**

**గత పంచాయతీ ఎన్నికల్లో 41.5% సీట్లలో విజయం**

**కొన్ని జిల్లాల్లో 40%.. మరికొన్నిచోట్ల 50% పైగా..**

**42 అమలైతే మరింత పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం**

**నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 34.. ఏపీ నిర్ణయం**



వివరాలు 2లో

## మొదట పరిషత్ ఎన్నికలకే మొగ్గు




స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను నిర్వహించాలనే అభిప్రాయం అధికార పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో వ్యక్తం అవుతోంది. పార్టీ, ఇతర సమావేశాల్లోనూ అందరు ఇదే అభిప్రాయాన్ని వెల్లడిస్తు న్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వ పని తీరుకు పరిషత్ ఎన్నికలు కొలమానంగా నిలుస్తాయని నాయకులు భావిస్తున్నా రు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన సీఎల్పీ సమావేశంలో మెజారిటీ శాసనసభ్యులు పార్టీ సింబల్‌తో జరిగే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలనే ముందుగా నిర్వహించాలని, ఆ తర్వాతే పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే ప్రభుత్వం మాత్రం ఏ ఎన్నికలు ముందుగా జరుగుతా యనే విషయ మై స్పష్టత ఇవ్వలేదు. గ్రామ పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం ముగిసి ఏడాది గడుస్తుండగా, మండల, జిల్లా పరిషత్ పాలక వర్గాల పదవీ కాలం ముగిసి ఆరు నెలలు

- **అనంతరం పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి**
- **మెజార్టీ కాంగ్రెస్ నాయకుల అభిప్రాయం**
- **ప్రభుత్వ పని తీరుకు కొలమానమని అంచనా**
- **సీఎం ప్రకటనతో బీసీ రిజర్వేషన్లపై స్పష్టత**
- **పార్టీ పరంగా 42 శాతం టిక్కెట్లు ఇస్తామని హామీ**

# అక్రమాల లెక్క తేలేనా..?

దీనితో మహిళా ఉద్యోగిని వేతనం కూడా నిలిపివేసినా తాత్కాలికంగా మళ్లీ మంజూరు చేస్తున్నారు. ఫర్నిచర్ వ్యవహారాన్ని నిగ్గు తేల్చేందుకు త్రిసభ్య కమిటీ పరి శీలన చేస్తోంది. 15 రోజుల వ్యవధిలోనే నివేదిక ఇవ్వాలని వైస్‌చాన్సలర్ బి.గోపాల ఆదేశించారు. తమ విభాగాల్లో పనులు చేసుకుంటూ ఫర్ని చర్‌పై వివరాలు సేకరించాలి. దాంతో కమిటీ నివేదిక ఇవ్వడానికి జాప్యం జరుగుతోంది.

**రికవరీకి అధికారుల ప్రయత్నం** గతంలో స్టోర్ విభాగానికి బాధ్యత వహించి న మహిళా ఉద్యోగిని భర్తను కోల్పోవడంతో ఆ కోటాలోనే ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉద్యోగం పొందారు. అంతకు ముందు స్టోర్ బాధ్యత వహించిన ఉద్యోగి బదిలీపై రాయలసీమ వెళ్లి పోయారు. అప్పట్లో ఎటువంటి పరిశీలన లేకుం డానే రికార్డుల్లో ఉన్న వివరాలతో ఫర్నిచర్‌ను మహిళా ఉద్యోగికి అప్పగించారు. తీరా ఆమెను మరో విభాగానికి బదిలీ చేసి వేరొకరికి బాధ్యత లు అప్పగించారు. ఆయన మాత్రం తనకు ఫర్నిచర్ అప్పగిస్తేనే భాధ్యతలు తీసుకుంటానని తేల్చిచెప్పారు. దాంతో ప్రతి విభాగం, కార్యాల యంలో తనిఖీలు చేశారు. కొంత ఫర్నీచర్ కానరాలేదు. దాని విలువ దాదాపు కోటి రూపా యలు ఉంటుందని ప్రచారం సాగింది. మరో సారి అదే ఫర్నిచర్ విలువ రూ.3 కోట్లు ఉం టుందని చర్చ జరిగింది. ఫర్నిచర్ వ్యవహారాన్ని నిగ్గు తేల్చేందుకు త్రిసభ్య కమిటీని వేశారు. విశ్వవిద్యాలయం ఏర్పడినప్పటి నుంచి వాస్తవ పరిశీలన లేకుండా రికార్డులలోనే నమోదు చేస్తున్నారు. స్టోర్ బాధ్యతను తీసుకున్నవారు కూడా రికార్డులనే చూస్తున్నారు. తీరా క్షేత్ర స్థాయిలోనూ ఫర్నీచర్ అప్పగిస్తేనే భాధ్యతను తీసుకుంటామని తాజా ఉద్యోగి చెప్పడంతో మొత్తం వ్యవహారం బయట పడింది.

**బడ్జెట్ కేటాయించింది ఎవరు?** వాస్తవానికి ఫర్నిచర్ కొనుగోలు, బడ్జెట్ కేటా యింపులు స్టోర్‌కు బాధ్యత వహించిన వారికి సంబంధం ఉండదు. అధికారుల బడ్జెట్ కేటా యింపులతో ఫర్నిచర్ కొనుగోలు చేస్తారు. ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళా శాలలకు, పరిశోధనా స్థానాలకు సరఫరా చేస్తా రు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యాన విశ్వ విద్యాలయం ఉన్నప్పటి నుంచి ఇదే విధానం అమలు జరుగుతోంది. కేవలం సమాచారం ఇవ్వడంతోపాటు, ఫర్నిచర్ అందినట్టు అంగీకార పత్రాన్ని స్టోర్ బా?ధ్యులు తీసుకుంటారు. విశ్వ విద్యాలయం ఏర్పడినప్పటి నుంచి అధికారులు దీనిపై పెద్దగా ద ృష్టి పెట్టలేదు. తాజాగా కొంత ఫర్నిచర్ లేదని తేలడంతో త్రిసభ్య కమిటీ రంగంలోకి దిగింది. పాడైన కుర్చీలు, ఏసీలు ఉంటే విడిచి పెడుతున్నారు. అదే బీరువాలు కనపించకపోతే సంబంధిత శాఖల నుంచి రిక వరీ పెడుతున్నారు. ఇంకా తేలనట్టయితే మహి ళా ఉద్యోగిని వద్ద రికవరీ చేస్తామంటూ వైస్ ఛాన్సలర్ బి.గోపాల్ తెలిపారు.

ఉద్యాన విశ్వ విద్యాలయంలోని వివిధ శాఖల్లో ఫర్నిచర్ మా యమైతే వారే బాధ్యత వహించాలి. అలా కాకుండా ఇప్పుడంతా స్టోర్‌కు బాధ్యత వహించే మహిళా ఉద్యోగికి బాధ్యుని చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఫర్నిచర్ కేటాయింపులు, కొనుగోళ్లు, బడ్జెట్ కేటాయింపులతో రికార్డు అసిస్టెంట్ స్థా యి ఉద్యోగికి సంబంధం ఉండదు, కేవలం ఫర్ని చర్ వివరాలను మాత్రమే నమోదు చేస్తారు.

**ఎవరి బాధ్యత వారిదే..!** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఉద్యాన విశ్వ విద్యాలయాన్ని గాడినపెట్టే ప్రయత్నాలు చేపట్టారు. వివిధ విభాగాల్లో ఇన్‌చార్జిలను తప్పించి రెగ్యులర్ అధికారులను నియమించారు. సీనియర్ అధికారిని ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్‌గా నియమించారు. నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మరోవైపు అన్ని విభాగాల ను ఒక క్రమపద్ధతిలో నడిచేలా చర్యలు తీసు కుంటోంది. ఫర్నిచర్ విషయంలో కూడా సంబంధిత విభాగాలే భాధ్యత వహించాల్సి ఉంటుంది. ఫర్నిచర్ అద ృశ్యమైతే సంబంధిత విభాగాధిపతి బాధ్యత వహించాలని, వారి నుంచే రికవరీ చేయాల్సి ఉంటుంది. ఇలా విశ్వ విద్యాలయంలో తాజా నిర?యం తీసుకున్నారు. మొత్తంపైన ఫర్నిచర్ కానరాకపోవడంపై నిజాలను నిగ్గు తేల్చే పనిలో కమిటీ నిమగ్నమైంది. రికవరీకి అధికారులు సిద్ధమవుతున్నారు.

## ధరల పర్యవేక్షణపై ఏపీ మంత్రుల కమిటీ సమావేశం...

మంత్రుల కమిటీ స్పందిస్తూ... డిసెంబర్ 2024లో ఆంధ్రప్రదేశ్ ద్రవ్యోల్బణం రేటు 4.34% కాగా, జాతీయ సగటు 5.22% కంటే తక్కువగా ఉందని వెల్లడించింది. ప్రభుత్వం 154 మండల కేంద్రాల్లోని సీపీ యాప్ ద్వారా ప్రతీరోజూ ధరల సేకరణ, విశ్లేషణ చేస్తోందని వివరించింది. అదేవిధంగా 151 రైతు బజార్ ధరలను విశ్లేషించడం జరుగుతుందని పేర్కొంది. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 69 నిత్యావసర సరుకుల ధరలను క్రమం తప్పకుండా పర్యవేక్షించనున్నారు. వీటిలో ధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, మసాలాలు ఉన్నాయి. గత ఏడాదితో పోల్చితే... కందిపప్పు (13%), గ్రౌండ్‌నట్ ఆయిల్ (4%), మిర్చి (27%) ధరలు తగ్గాయి. ఏపీ మిషన్ మిల్లెట్ వంటి పథకాల ద్వారా జొన్నలు, రాగులను ప్రోత్సహించేందుకు నిర?యించారు. మిడ్-డే మీల్స్, సంక్షేమ పథకాలలో మిల్లెట్లు చేర్చడం, అదే విధంగా మిల్లెట్ వాడకాన్ని ప్రోత్సహించడంపైనా అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు ధరల సమాచారం ఎప్పటికప్పుడు అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు మంత్రుల కమిటీ పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా రవాణా ఖర్చులు అధికంగా ఉండడం కొన్ని ప్రాంతాల్లో ధరలు పెరగడానికి కారణం కావడంతో... ధరల అదుపుకు తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు మంత్రుల కమిటీ ఆదేశాలు జారీ చేసింది.

# పరపతి పాయే..!

జిల్లాలో ఇటువంటి బాధితులు ఎందరో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస యోజనలో మంజూరు చేసిన అర్బన్ హౌసింగ్ అభాసుపాలవుతోంది. ఏపీ టిడ్కో ఆధ్వర్యంలో అర్బన్ హౌసింగ్ పథకాన్ని అమలు చేసింది. టీడీపీ హయాంలో ఎన్టీఆర్ నగర్ పేరుతో టిడ్కో ఇళ్లను ప్రారంభించింది. భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, తణుకు పట్టణాల్లో నిర్మాణాలు చేపట్టారు. అప్పట్లోనే 75 శాతం నిర్మాణం పూర్తయ్యింది. తర్వాత వైసీపీ అధికారం లోకి వచ్చింది. టిడ్కో ఇళ్ల నిర్మాణంలో వేగం తగ్గింది. కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించలేదు. తణుకులో ఇంటి నిర్మాణాన్ని నిలిపి వేయాలంటూ స్పష్టం చేసింది. మిగిలిన మూడు పట్టణాల్లో ఏజన్సీ నిర్మాణాలు చేపట్టలేదు. ప్రభుత్వం నుంచి బకా యిలు చెల్లింపులు నిలిచిపోవ డంతో ఏజన్సీ ముఖం చాటే సింది. పనులు చేపట్టలేదు. మూడేళ్లు గడచిన తర్వాత వైసీపీ ప్రభుత్వం కళ్లు తెరిచింది. బ్యాంకుల నుం చి టిడ్కో లబ్ధిదారులకు రుణాలు అందజేసింది. ఇళ్లు అప్పగించే వరకు ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని చెప్పుకొ చ్చింది. జిల్లాలో పది వేల మంది టిడ్కో లబ్ధిదారులకు రుణాలు ఇచ్చారు. దాదాపు రూ.300 కోట్లు మంజూరుచేశారు. ఏజెన్సీకి మాత్రం పూర్తిస్థాయిలో సొమ్ములు చెల్లించలేదు. వైసీపీ ప్రభుత్వం వాటిని దారి మళ్లించింది. ఫలితంగా ఇప్పటికీ ఇళ్లు పూర్తికాలేదు.

**ఆందోళనలో లబ్ధిదారులు** బ్యాంకుల నుంచి రుణాలు పొందిన లబ్ధిదారులు ఆందో ళన చెందుతున్నారు. ఇళ్లు అప్పగించకపోవడంతో బ్యాంకు వాయిదాలు చెల్లించలేదు. దీంతో సిబిల్ పాయింట్‌లు పడిపో యాయి. ఇతర రుణాల కోసం బ్యాంకులకు వెళు తుంటే సిబిల్ స్కోర్ చూస్తున్నారు. అప్పు ఇవ్వలే మంటూ తేల్చి చెబుతున్నారు. చివర కు సూక్ష్మ ఫైనాన్స్ సంస్థలు వ్యక్తిగత రుణా లు ఇవ్వడానికి ససేమిరా అంటున్నాయి. ఇలా వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదానికి టిడ్కో లబ్ధిదారులు పరపతి కోల్పోయారు. ఇళ్లకు నోచుకోలేదు. మెడపై అప్పు కత్తి వేలాడుతోంది. మున్ముందు మరింత మంది ఎన్‌పీఏ జాబితాలో చేరనున్నారు. ప్రభుత్వం రెండేళ్ల వ్యవధి విధిం చింది. ఆ తర్వాత వాయిదాలు చెల్లిస్తారని బ్యాంకులకు హామీ ఇచ్చింది. అప్పటిదాకా వడ్డీ చెల్లిస్తామని చెప్పుకొచ్చింది. భవిష్యత్తులో వేల మంది లబ్ధిదారులకు రెండేళ్ల వ్యవధి పూర్తికానుంది. వారు ఎన్‌పీఏ జాబితాలో చేరిపోనున్నారు.

**ప్రభుత్వానికి నివేదిక** టిడ్కో లబ్ధిదారులు రుణాలు చెల్లించకపోవడంతో అధికా రులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. జిల్లాలో నిరర్ధక ఆస్తుల (ఎన్‌పీఏ) జాబితాలో చేరిన లబ్ధిదారుల జాబితాను కూటమి ప్రభుత్వానికి చేరవేశారు. భీమవరం, తాడేపల్లి గూడెం, తణుకు, పాలకొల్లు పట్టణాల్లోనూ ఎన్‌పీఏ జాబితా లో చేరిన లబ్ధిదారులు వున్నారు. వారంతా ఇప్పుడు గగ్గోలు పెడుతున్నారు. ఓ వైపు ఇల్లు లేక మరోవైపు బ్యాంకులు ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నారు. అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఇంకోవైపు లబ్ధిదారులు తమ వంతుగా చెల్లించిన సొమ్ము లకు వడ్డీ చెల్లిస్తున్నారు. అప్పులు తెచ్చి తమ వంతుగా రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లించారు. సదరు అప్పును తీర్చడానికి ఆపసోపాలు పడుతున్నారు.

# బీసీలు భళా!

పెద్దపల్లి జిల్లాలో 263 గ్రామ పంచాయతీలున్నాయి. రిజర్వేషన్ ప్రకారం బీసీలకు 70 సీట్లు కేటాయించారు. జనరల్ స్థానాల్లో మరో 74 మంది బీసీ అభ్యర్థులు గెలుపొందారు. దాంతో, ఇక్కడ బీసీ సర్పంచుల సంఖ్య 144. అంటే.. గ్రామ పంచాయతీల్లో బీసీ ప్రజా ప్రతినిధులు 54.75 శాతం. ఇదే జిల్లాలో ఎంపీటీసీ స్థానాలు 138 ఉండగా.. వాటిలో బీసీలకు 37 కేటాయించారు. మరో 39 జనరల్ స్థానాల్లోనూ బీసీలు విజయం సాధించారు. వెరసి, బీసీ ఎంపీటీసీల సంఖ్య 76కు.. వారి శాతం 55కు చేరింది. జడ్పీటీసీ సీట్లు 13 ఉండగా.. వాటిలో 4 రిజర్వ్ చేశారు. మరో రెండు జనరల్ సీట్లలో విజయం సాధించారు. జిల్లాలో జడ్పీటీసీల సంఖ్య ఆరుకు.. మొత్తం సీట్లలో వారి శాతం 46.15 శాతానికి చేరింది. ఈ జిల్లాలో అన్ని ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం ఎక్కువే. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 647 గ్రామ పంచాయతీలు ఉండగా 175 బీసీలకు రిజర్వ్ అయ్యాయి. మరో 107 జనరల్ స్థానాల్లోనూ వారు విజయం సాధించారు. ఇక్కడ మొత్తం బీసీ సర్పంచుల సంఖ్య 282. అంటే, పంచాయతీల్లో బీసీ సర్పంచుల ప్రాతినిధ్యం 43.58న్న. ఎంపీటీసీ స్థానాలు 295 ఉంటే.. వాటిలో బీసీలకు 61 కేటాయించారు. మరో 71 జనరల్ స్థానాల్లో గెలవడంతో వారి సంఖ్య 132కి చేరింది. అంటే, ఎంపీటీసీల్లో బీసీల ప్రాతినిధ్యం 44.74 శాతానికి పెరిగింది. ఇక, జిల్లాలోని 25 జడ్పీటీసీలకు 5 బీసీలకు కేటాయించగా.. మరో 3 జనరల్ స్థానాల్లో విజయం సాధించారు. జడ్పీటీసీల్లో వారి ప్రాతినిధ్యం 32 శాతానికి చేరింది. ...కొన్ని జిల్లాల్లో బీసీల ప్రాతినిధ్యం ఎక్కువ! మరికొన్ని జిల్లాల్లో తక్కువ! మొత్తంగా మాత్రం రిజర్వేషన్ కంటే అధికమే! సర్పంచి నుంచి జడ్పీటీసీ వరకూ ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి! ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల విషయమై పెద్ద చర్చే నడుస్తోంది. కుల గణన తర్వాత బీసీలకు పార్టీపరంగా తాము 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తామని అధికార కాంగ్రెస్ ప్రకటించింది. అదే కోటాను చట్టపరంగా ఇవ్వాలని బీఆర్ఎస్, బీజేపీ డిమాండ్ చేస్తున్నాయి. రాజకీయ వాదోపవాదాలను పక్కనపెడితే.. అసలు స్థానిక సంస్థల్లో గత ఎన్నికల్లో గెలిచి.. మొన్నటి వరకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా ఉన్న వారి సంఖ్య ఎంత? వారి ప్రాతినిధ్య శాతం ఎంత? వారికి రిజర్వు చేసిన 23 శాతం మేరకే ఉన్నారా? ఎక్కువ తక్కువ ఏమైనా ఉన్నారా!? అన్న అంశం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలోనే.. స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యంపై 'ఆంధ్రజ్యోతి' సమాచారం సేకరించింది. రాష్ట్రంలో 32 జిల్లాల్లోని (హైదరాబాద్ మినహా) వివరాలు పరిశీలిస్తే.. బీసీలు తమకు కేటాయించిన రిజర్వేషన్ల కంటే ఎక్కువగానే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాజకీయ చైతన్యంతో వారికి కేటాయించిన 23 శాతం రిజర్వుడ్ సీట్లలోనే కాకుండా అనేకచోట్ల జనరల్ స్థానాల్లోను గెలుపొందారు. రాజకీయంగా బలోపేతం అయ్యారు. కొన్ని జిల్లాల్లో అయితే, ఇప్పుడు ప్రకటించిన 42 శాతం కంటే కూడా ఎక్కువగానే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరికొన్ని జిల్లాల్లో 50 శాతానికిపైగా స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం కొనసాగుతుండడం గమనార్హం. ఎస్టీ తండాలు, పెసా పంచాయతీలను మినహాయించి లెక్కిస్తే బీసీల ప్రాతినిధ్య శాతం మరికాస్త పెరుగుతుంది. ఇప్పుడు బీసీలకు పార్టీలు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తే.. క్షేత్రస్థాయిలో వారి ప్రాతినిధ్యం మరికాస్త పెరిగే అవకాశం ఉంది.

**పంచాయతీల్లో 41.5 శాతం** గత పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 41.5 శాతం స్థానాల్లో బీసీలు విజయం సాధించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ లెక్కల ప్రకారం.. గత ఎన్నికలనాటికి రాష్ట్రంలో 12,751 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిలో ఎస్టీ తండాలు 1,177, పెసా చట్టం (షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్న పంచాయతీలు 1,281) పోను మిగిలిన వాటిలో 23 శాతం రిజర్వేషన్ల చొప్పున 2,345 పంచాయతీలను బీసీలకు కేటాయించారు. రాజకీయ చైతన్యం.. ఆర్థికంగా అండదండలు.. స్థానిక పరిస్థితులు.. కారణాలు ఏవైనా తమకు కేటాయించిన స్థానాలతోపాటు పలుచోట్ల జనరల్ స్థానాల్లోనూ పోటీ చేసి గెలిచారు. రిజర్వుడ్, జనరల్ కలిపి రాష్ట్రవ్యాప్తంగా 4,274 పంచాయతీల్లో బీసీలు గెలుపొందారు. అంటే, మొత్తం గ్రామ పంచాయతీల్లో 33 శాతం.. ఎస్టీ తండాలు, పెసా చట్టం కింద ఉన్న గ్రామాలను మినహాయించి లెక్కిస్తే 41.5 శాతం స్థానాల్లో బీసీలు విజయం సాధించినట్లు అయింది. వెరసి, బీసీల కోటా 23 శాతమే అయినా.. దానికి మించి 18.5 శాతం స్థానాల్లో బీసీ అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలిచారు.

**ఎంపీటీసీ.. జడ్పీటీసీల్లోనూ** రాష్ట్రంలో 5,781 ఎంపీటీసీ స్థానాలున్నాయి. వీటిలో ఎస్టీ తండాలు, పెసా చట్టం కింద మినహాయించిన తర్వాత 1,224 స్థానాలను బీసీలకు కేటాయించారు. కానీ, బీసీలు జనరల్ స్థానాల్లోను పోటీ పడి మరో 998 సీట్లలో విజయం సాధించారు. దీని ప్రకారం.. బీసీలు గెలిచిన ఎంపీటీసీల శాతం దాదాపుగా 38.5 శాతంగా ఉంది. ఎస్టీ తండాలు, పెసా చట్టం కింద మినహాయించిన స్థానాలను తీసేసి మిగిలిన స్థానాల్లో గెలిచిన బీసీల శాతం చూస్తే.. 41-42 శాతం ఉంటుందని అంచనా. ఇక, రాష్ట్రంలో 512 జడ్పీటీసీ స్థానాలు ఉండగా.. వాటిలోనూ బీసీలకు కేటాయించిన 23 శాతం కంటే ఎక్కువగానే గెలుపొందారు. సుమారు 33 శాతం బీసీలు జడ్పీటీసీలుగా పనిచేశారు.

**జిల్లాలవారీగా పరిస్థితి ఇదీ..**

జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం గ్రామ పంచాయతీలు 255. వీటిలో బీసీలకు 80 స్థానాలు రిజర్వ్ చేశారు. వాటితోపాటు జనరల్ స్థానాల్లో 55 మంది విజయం సాధించడంతో బీసీ సర్పంచుల సంఖ్య 135కి చేరింది. అంటే, పంచాయతీల్లో బీసీల ప్రాతినిధ్యం 52.94. ఇక, 141 ఎంపీటీసీ స్థానాల్లో బీసీలకు 44 కేటాయించగా.. మరో 30 జనరల్ స్థానాలనూ కైవసం చేసుకున్నారు. ఈ జిల్లాలో 52.48 శాతం ఎంపీటీసీ స్థానాల్లో బీసీలదే ప్రాతినిధ్యం. జడ్పీటీసీ స్థానాలు 12 ఉండగా.. బీసీలకు ఐదు రిజర్వ్ చేశారు. మరో జనరల్ స్థానంలో విజయం సాధించడంతో ఆ సంఖ్య ఆరుకు చేరింది. దాంతో జడ్పీటీసీల్లో బీసీలు 50 శాతం దక్కించుకున్నట్లు అయింది. భూపాలపల్లి జిల్లాలో 240 గ్రామ పంచాయతీలకు 51 బీసీలకు కేటాయించారు. జనరల్ స్థానాల్లో పోటీ చేసి 49 చోట్ల విజయం సాధించడంతో బీసీల సంఖ్య 100కి చేరింది. తద్వారా, ఇక్కడి పంచాయతీల్లో బీసీ సర్పంచులు 41.66 శాతానికి చేరారు. ఇక్కడ ఎంపీటీసీ స్థానాలు 102 ఉండగా.. బీసీలకు 23 కేటాయించారు. జనరల్ స్థానాల్లో 20 మంది గెలవడంతో వారి సంఖ్య 43కి చేరింది. అంటే, మొత్తం ఎంపీటీసీల్లో బీసీలు 48 శాతం. జడ్పీటీసీ స్థానాలు 11 ఉండగా.. బీసీలకు 2 కేటాయించగా.. జనరల్ స్థానాల్లో మరో ఇద్దరు విజయం సాధించారు. దాంతో, సంఖ్యాపరంగా వారి ప్రాతినిధ్యం నాలుగుకిబీ శాతాల్లో 36.3కి చేరింది. నారాయణపేట జిల్లాలో గ్రామ పంచాయతీలు 280 ఉండగా.. బీసీలకు 84 రిజర్వ్ చేశారు. 47 మంది జనరల్ స్థానాల్లో విజయం సాధించడంతో ఇక్కడ బీసీ సర్పంచులు 131కి (46.78 శాతం) చేరారు. ఇక, 140 ఎంపీటీసీ స్థానాలకు బీసీలకు 52 కేటాయించారు. జనరల్ స్థానాల్లో మరో 24 మంది గెలిచారు. మొత్తంగా 76 మంది ఎంపీటీసీలతో 54.28 శాతానికి చేరారు. 11 జడ్పీటీసీ స్థానాలకు నాలుగు బీసీలకు కేటాయించగా.. మరొక జనరల్ స్థానం దక్కించుకున్నారు. దీంతో, ఇక్కడ జడ్పీటీసీల్లో బీసీలు 45 శాతం దక్కించుకున్నారు. జగిత్యాల జిల్లాలో గ్రామ పంచాయతీలు 379. వీటిలో బీసీలకు రిజర్వు చేసింది 94. జనరల్ స్థానాల్లో 91 మంది గెలవడంతో వారి సంఖ్య 185కి పెరిగింది. తద్వారా, ఇక్కడి పంచాయతీల్లో బీసీల ప్రాతినిధ్యం 48.81కి చేరింది. అలాగే, ఎంపీటీసీ స్థానాలు 214 ఉండగా.. బీసీలకు 58 రిజర్వు చేశారు.

జనరల్ స్థానాల్లో మరో 36 మంది గెలిచారు. 94 మంది ఎంపీటీసీలతో 43.92 శాతం ప్రాతినిధ్యం దక్కించుకున్నారు. మొత్తం 18 జడ్పీటీసీల్లో ఏడు దక్కించుకోవడం ద్వారా 38.8 శాతం ప్రాతినిధ్యం దక్కింది. సిద్దిపేట జిల్లాలో 501 గ్రామ పంచాయతీలకు 183 బీసీలకు కేటాయించారు. 57 జనరల్ స్థానాల్లోనూ వీరు గెలిచారు. మొత్తం 240 సర్పంచు పదవులతో 47.90 శాతం ప్రాతినిధ్యాన్ని దక్కించుకున్నారు. ఇక, ఎంపీటీసీ స్థానాలు 226 ఉండగా.. బీసీలకు 86 కేటాయిస్తే మరో 20 జనరల్ స్థానాల్లోనూ గెలిచారు. మొత్తంగా 106 ఎంపీటీసీ పదవులతో 46.90 శాతం ప్రాతినిధ్యం దక్కింది. అలాగే, ఈ జిల్లాలో 20 జడ్పీటీసీలు ఉన్నాయి. వీటిలో ఆరు బీసీలకు కేటాయించగా.. మరో మూడు జనరల్ స్థానాల్లో విజయం సాధించడంతో 9 చోట్ల వారిదే ప్రాతినిధ్యం. అంటే, జడ్పీటీసీల్లో 45 శాతం దక్కించుకున్నట్లయింది.


# మొదట పరిషత్ ఎన్నికలకే మొగ్గు

కావస్తున్నది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం పంచాయతీ, మండ ల, జిల్లా పరిషత్ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నది. కొత్తగా ఏర్పాటైన పంచాయతీలు, పెరిగిన ఓటర్లను బట్టి ఆయా మండలాల్లో ఎంపీటీసీ స్థానాల సవరణ పూర్తి కావచ్చింది. అయితే గత ఎన్నికల కంటే జిల్లాలో ఒక ఎంపీటీసీ స్థానం జగిత్యాల జిల్లాలోని ఎండపల్లి మండల పరిధిలోకి వెళ్లగా, గతంలో ఎన్నిక లు కాకుండా ఉన్న కుందనపల్లి, లింగాపూర్, వెంకట్రా వుపల్లి ఎంపీటీసీ స్థానాలకు ఈసారి ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. దీంతో జిల్లాలో 13 మండల పరిషత్‌ల్లోని 140 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.


**ప్రజల్లోకి సంక్షేమ పథకాలు..** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది. ఎన్నికల సందరరేగా ఇచ్చిన హామీల్లో కొన్ని మాత్రమే అమలయ్యాయి. ఇప్పటి వరకు అమ లు చేసిన పథకాలు, చేపట్టిన అభివ ృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకపోవాలని పార్టీ నాయకులు, కార్యకర్త లకు ప్రభుత్వం సూచిస్తున్నది. ఇప్పటి వరకు రైతులకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ కాగా, రైతు భరోసా పథకం ఆరంభం అయ్యింది. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, గ ృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్, రూ.500లకే సబ్సిడీ వంట గ్యాస్, రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్య సదుపా యం కల్పించారు. గత నెల 26న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ఆరంభిం చారు. రైతుభరోసా పథకం ద్వారా బుధవారం నుంచి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. ఈ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకవెళ్లని కారణంగా రావాల్సిన మైలేజీ రావడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అలాగే ఏ రాష్ట్రం చేయని విధంగా ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన అంశాలపై విస్త ృత ప్రచారం చేయాలని, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టేలా కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నది. వీటిని ప్రజల్లోకి తీసుకవెళ్లిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉన్నది.

– **కొలిక్కి వచ్చిన రిజర్వేషన్ల అంశం..** ఎన్నికల సందరరేగా ఇచ్చిన హామీ మేరకు ప్రభు త్వం చేపట్టిన కుల గణన సర్వే కారణంగా బీసీ రిజ ర్వేషన్ల అంశం కొలిక్కి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయ కులు భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు రాజ్యాంగబద్ధంగా కాకపోయినా, పార్టీ పరంగా బీసీలకు 42 శాతం టిక్కెట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో రిజర్వేషన్లపై నెలకొన్న సందిగ్ధతకు కొంత తెరపడినట్లర ్యింది. రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు కల్పించడం ఇప్పట్లో సాధ్యం కాదని స్పష్టం కావడంతో ముందుగా పంచాయతీ ఎన్నికల కంటే పార్టీ సింబల్‌తో జరిగే మండల, జిల్లాపరిషత్ ఎన్నికలను నిర్వహిస్తే ప్రభుత్వ పనితీరుపట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారా, వ్యతిరే కంగా ఉన్నారా తెలియనున్నదని పార్టీ నాయకులు అంటున్నారు. అనుకూల ఫలితాలు వస్తే మిగతా ఎన్నికల్లో పార్టీ పరంగా విజయం సాధించడం నల్లేరుపై నడకేనని పార్టీ నాయకులు అంటున్నారు. ప్రభుత్వం కూడా ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను నిర్వహించేందుకే మొగ్గు చూపుతున్నట్లు కనబడుతోంది.

# లీజు గడువు ముగిసినా శిల్పా సహకార, శిల్పా మహిళా బ్యాంక్,నంది రైతు సమాఖ్య కార్యకలాపాలు.







**ఏడాది గడుస్తున్నా ఖాళీ చేయించని అధికారులు.**

**తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి బాడుగకు తీసుకున్నారు.**

**రైతులకు,ప్రభుత్వానికి భారీగా నష్టం కల్గింది.**

**నూనె పల్లె మార్కెట్ యార్డు కొట్టేయడానికి కన్నేసిన నాయకులు.**

**స్థలం మాదంటూ హైకోర్టులో రిట్ పిటిషన్.**

**మంత్రులు,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళతా.**


**మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి.**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 06. పల్లె వెలుగు ):ప్రభుత్వం రైతులకోసం ఏర్పాటుచేసిన వ్యవసాయ కమిటీకి చెందిన దుకాణాలు తప్పుడు డాక్యుమెంట్లు స ృష్టించి కారు చౌకగా దుకాణాలు దక్కించుకునీ గడువు ముగిసినా వ్యాపారాలు సాగిస్తున్నారని మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. టెక్కే వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కల్పనా కుమారిని కలిశారు.ఈ సందరరేగా మార్కెట్ యాడ్ డైరెక్టర్ తో మాట్లాడుతూ శిల్పా సహకార,శిల్పా మహిళా బ్యాంక్, నంది రైతు సమైక్య గడువు ముగిసినా ఎందుకు ఖాళీ చేయించలేదని ప్రశ్నించారు.దుకాణాలు తీసుకునే సమయంలో తప్పుడు డాక్యుమెంట్స్ స ృష్టించి తక్కువదరకు తీసుకున్నా డాక్యుమెంట్స్ ఎందుకు పరసిలించలేదన్నారు.ప్రస్తుతం 30.6.2024 లో గడువు ముగిసినా ఖాళీ చేయించలేదన్నారు.ప్రభుత్వానికి,రైతులకు నష్టం కల్గించినా పట్టించుకోకపోవడం విశేషమన్నారు.మార్కెట్లో చిన్న దుకాణం బాడుగకు తీసుకున్నా 10 వేలు పైనే ఉందని,వీరికి ఒకొక్క దుకాణం 2 వెలకే ఇచ్చి భారీ నష్టం కల్గించారని అన్నారు.గడువు ముగిసినా ఇప్పటివరకు ఎందుకు ఖాళీ చేయించలేదు,కనీసం నోతీసులైనా ఇచ్చారా అని ప్రశ్నించారు.అన్నిటికీ సమాధానం ఒక్కటే అని పిర్యాదు ఇవ్వండి చర్యలు తీసుకుంటాం అనే సమాధానం రావడం గమనార్హం.సామాన్యులకు ఒక న్యాయం ఉన్నవారికి ఒక న్యాయం అని తెలుస్తోంది.అనంతరం మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి మీడియా తో మాట్లాడారు.నంద్యాలలో మార్కెట్ యార్డు ను 1970 లో స్థాపించారని అన్నారు.నూనె పల్లిలో 1969 లో స్థాపించి అక్కడ కార్యాలయాలు,గొడౌన్స్ కట్టించారన్నారు.మార్కెట్ యార్డు కు సంబందించి 1975 నుంచి ఎందరో ప్రముఖులు చైర్మన్లు గా పనిచేసారన్నారు.కొన్నేళ్ల క్రితం శిల్పా సహకార,శిల్పా మహిళా బ్యాంక్,నంది రైతు సమైక్య ను ఏర్పాటు చేసేందుకు మార్కెట్ యార్డ్ కు సంబంధించిన 20 దుకాణాలు తప్పుడు డాక్యుమెంట్స్ స ృష్టించి తక్కువధరకు లీజుకు తీసుకున్నారని ఆరోపించారు.లీజు సమయంలో డాక్యుమెంట్స్ సరిగా పరసిలించకుండా లీజుకు ఇచ్చారని,వాటికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మీడియా కు చూపించారు.అటు ప్రభుత్వానికి,ఇటు రైతులకు నష్టం కల్గించారని అన్నారు.స్వార్ధ ప్రయోజనాల కోసం వ్యాపారాలు చేస్తున్నారని విమర్శించారు.ప్రస్తుతం మార్కెట్లో ఏ దుకాణం బాడుగకు తీసుకున్నా 10 వేలు తక్కువ లేదన్నారు.దొంగ డాక్యుమెంట్స్ స ృష్టించి 20 దుకాణాలకు నెలకు 40 వేలు ఇస్తున్నారని అన్నారు.ప్రభుత్వ నిభందనలు మేరకు లీజు గడువు ముగిసిన తర్వాత ఖాళీ చేయకుండా ఎడదిగా వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు.గడువు ముగిసినా అధికారులు ఎందుకు ఖాళీ చేయించలేకపోతున్నారో అర్థం కానీ పరిస్థితి అన్నారు.లీజు డాక్యుమెంట్స్ లో ఆ దుకాణాల్లో ఎలాంటి సమావేశాలు నిర్వహించకూడదని ఉన్నా నిభందనలు విరుద్ధంగా శిల్పా మహిళా బ్యాంక్ లో సమావేశాలు నిర్వహిస్తున్నా అధికారులు మౌనంగా ఉన్నారని ఆరోపించారు.నంది రైతు సమాఖ్య కు సంబంధించిన డాక్యుమెంట్ ఎం.వి.క ృషా? రెడ్డి పేరుతో స్టాంప్ తీసుకొని బి.రెడ్డి పేరుతో సంతకాలు ఉన్నాయని అన్నారు.శిల్పా సహకారు సైతం బి.రెడ్డి పేరుతో సంతకాలు ఉన్నాయని ఆధారాలతో సహా చూపించారు.గతంలో వారికి అనుకూలమైన చైర్మెన్ తో ఉత్తర్వులు పొంది తప్పుడు డాక్యుమెంట్స్ స ృష్టించి లీజు పొందరన్నారు.నూనె పల్లె మార్కెట్ యార్డ్ ప్రభుత్వ స్థలం అని అందరికీ తెలిసిన విషయమే అన్నారు.నూనె పల్లె మార్కెట్ యార్డు స్థలం ను కొట్టేయడానికి తప్పుడు డాక్యుమెంట్ స ృష్టించి ఈ స్థలం మాదే అంటూ హైకోర్టు లో రిట్ పిటిషన్ వేసిన విషయాన్ని గుర్తుచేశారు.ప్రభుత్వ స్థలాలు,ఆస్తులను కొట్టేయాలని చూస్తున్నా అధికారులు మౌనంగా ఉండడం దారుణమని అన్నారు.శిల్పా సహకార,శిల్పా మహిళా బ్యాంక్, నంది రైతు సమాఖ్య ను ఖాళీ చేయించకుంటే చట్ట ప్రకారంగా వెళతానని అన్నారు.మహాశివరాత్రికి శ్రీశైలం కు వస్తున్న మంత్రులు ఎన్.ఎం.డి.ఫరూఖ్,అచ్చం నాయుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద ృష్టికి తీసుకొని వెళతానని అన్నారు.

# మొగలిచెర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామివారితో అనుభవాలు..

## పారాయణం తో పరివర్తన..

**మంత్రాలయం ఫిబ్రవరి6 పల్లె వెలుగు (ప్రతినిధి)** నువ్వు నీచాదస్తం తో నన్ను కాల్చుకు తినొద్దు నన్ను నీకు తోడుగా రమ్మన్నావు..నీతో పాటు వచ్చాను..నువ్వు పారాయణమే చేసుకుంటావో..పొర్లుదండాలు పెడతావో..నీ ఇష్టం..అవన్నీ చేయమని నన్ను బలవంతం చేయకు.." అని ఖరాఖండిగా తేల్చి చెప్పేసింది..అలా మాట్లాడుతున్న కూతురుని చూసి మౌనంగా తలూపింది ఆ పిల్ల తల్లి..ఆ అమ్మాయి వయసు పాతికేళ్ల లోపే..తల్లికి సుమారు నలభైఐదేళ్ల వయసు ఉన్నది..ఆమె పేరు రాజేశ్వరి గారు..ఆ అమ్మాయి పేరు కల్యాణి.ఆతల్లీకూతుళ్ళు ఆరోజు ఉదయమే శ్రీ స్వామివారి మందిరానికి బస్సులో వచ్చారు..బస్సుదిగగానే..రాజేశ్వరి గారు నేరుగా బావి వద్దకు వెళ్లి తన కాళ్ళూ చేతులు కడుక్కొని. కొన్ని నీళ్లు నెత్తిన చల్లుకుని. కూతురి నెత్తిమీద కూడా చల్లింది.. అప్పుడే ఆ అమ్మాయి చిరాగ్గా ముఖం పెట్టుకున్నది..ఆ అమ్మాయికి దైవం మీద పెద్దగా విశ్వాసం లేదు..పైగా భక్తి, విశ్వాసాలు కలిగిన వారిని చూస్తే చిరాకు కూడా..శ్రీ స్వామి వారి మందిరానికి కూడా కేవలం తన తల్లి తోడుగా రమ్మని బలవంతం చేస్తే వచ్చింది.. వచ్చే ముందు కూడా తల్లితో తనను నమస్కారం పెట్టమని బలవంతం చేయొద్దని చెప్పింది.సరే అని చెప్పి బైలుదేరింది ఆవిడ.. శ్రీ స్వామివారి మందిరం లోపలికి వచ్చి..శ్రీ స్వామివారి ప్రధాన మంటపం చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ చేసి..అర్చన చేయించు కొని..ముందున్న మంటపం లో కూర్చున్నారు రాజేశ్వరి గారు.. ఆరోజు ఆదివారం..భక్తులు ఎక్కువగానే వచ్చారు..శ్రీ స్వామి వారి మందిరం కోలాహలంగా ఉన్నది..కొందరు జుట్టు విరబో సుకొని..మందిరం చుట్టూ కేకలు పెడుతూ పరిగెడు తున్నారు..మరికొందరు మంటపం లో పడుకొని వున్నారు..ఇంకొందరు దత్తాత్రేయా మమ్ములను చల్లంగా చూడు.." అని గట్టిగా ప్రార్థిస్తున్నారు..మందిరానికి బైట వైపు..భజన జరుగుతున్నది..పరిసరాలు మరచిపోయి భజన చేస్తున్నారు కొందరు..ఇంత సేపూ ఆ అమ్మాయి మంటపం లో కూర్చుని అందరినీ గమనిస్తోంది..ఏ మహత్తూ లేకపోతే.. ఇంతమంది..ఇంత విశ్వాసం తో ఇక్కడికి ఎందు కొస్తారు?.. అని మొదటిసారిగా ఆఅమ్మాయి మనసులో సందేహం మొదలైంది..మెల్లిగా వాళ్ళమ్మ దగ్గరకువెళ్లి.. "అమ్మా.. ఇందాక నుంచిగమనిస్తున్నాను..ఇక్కడ సిద్ధిపొందిన ఈ స్వామి వారి మీద అందరికీ ఇంతటి భక్తి విశ్వాసాలు న్నాయి..ఏమిటీ మహాత్యం?.."అని అడిగింది..అలా అడిగిన కూతురి వైపు ఆశ్చర్యంగా చూసిన ఆ తల్లి..తాను పారాయణం చేస్తున్న శ్రీ స్వామివారి జీవిత చరిత్రను చదవమని ఆ అమ్మాయికి ఇచ్చింది..పారాయణమే చేస్తావో..పొర్లుదండాలే పెడతావో..నీ ఇష్టం.. అని చెప్పిన ఆ పిల్ల..కేవలం రెండుగంటల సేపు శ్రీ స్వామివారి మందిరం లో గడిపి..మనసులో ఏర్పడిన కుతూహలం కారణంగా శ్రీ స్వామివారి జీవిత చరిత్రను పారాయణం చేయడం మొదలుపెట్టింది..సాయంత్రం నాలుగు గంటలకు ఆ పుస్తకాన్ని పూర్తిగా చదవడం పూర్తిచేసింది..తన తల్లి దగ్గరకు వచ్చి.."అమ్మా.. స్వామివారి సమాధిని దర్శించుకుంటాను.." అన్నది అనడమేకాదు..తల్లిని వెంటబెట్టుకొని.. శ్రీ స్వామివారి సమాధి దర్శనం చేసుకొని. అర్చన కూడా చేయించు కున్నది మంటపంలో ఉన్న శ్రీ స్వామివారి చిత్రపటానికి తల ఆనించి కొద్దిసేపు నిలబడింది..ఆ సమయంలో ఆ అమ్మాయి కళ్ల నుంచి అశ్రువులు ధారగా కారుతు న్నాయి.. స్వామివారి మీద భక్తి వల్లనా.. లేక పశ్చాత్తాపం వల్లనా అనేది ఆ దైవానికే తెలియాలి.. అంతవరకూ ఆ అమ్మాయిలో ఉన్న మొండితనం..దైవం పట్ల ఉన్న నిరసన భావం ఎటు పోయాయో తెలీదు.ఆ నిమిషం వరకూ..కల్యాణి అని పిలువబడే ఆ అమ్మాయి.. మొగలిచెర్ల గ్రామం వద్ద సిద్ధిపొందిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి భక్తురాలు కల్యాణిగా మారిపోయింది.. మరెప్పుడూ దైవం పట్ల చులకన భావాన్ని ప్రదర్శించ లేదు..ప్రస్తుతం వివాహం చేసుకొని సాఫ్టువేర్ ఇంజినీర్ గా పనిచేస్తున్న కల్యాణి ..ప్రతి సంవత్సరం రెండుసార్లు భర్త తో



సహా శ్రీ స్వామివారి మందిరాన్ని దర్శిస్తున్నది...ఒకప్పుడు "ఏమిటీ మహాత్యం?.." అని తన తల్లిని ప్రశ్నించిన కల్యాణి..తన లో వచ్చిన మార్పే ఆ మహాత్యం అని గ్రహించింది..శ్రీ స్వామివారిని దర్శించడానికి భర్తతో కలిసి మందిరానికి వచ్చిన ప్రతిసారీ భక్తులకు అన్నదానం చేసి.. తిరిగి వెళ్లడం కల్యాణి కి ఆనవాయితీగా మారి పోయింది..కల్యాణి ఈ విధంగా మారిపోవడానికి శ్రీ స్వామివారి చల్లని కరుణ కాక మరేమిటి?..

# గండికోట రహస్యం



గండికోట అసలు రహస్యం చాలామందికి తెలియకపోవచ్చు..కడపజిల్లాలో గండికోట చూసేందుకు పోయే చాలా మందికి ఈ గండికోట ప్రపంచంలో ఎంత ప్రసిద్ధి చెందిందో బహుశా తెలియకపోవచ్చు. గండికోట లోని భవనాలు, ఆలయాలు , మినార్లు, మసీదులు లేదా ఇతరత్రా చారిత్రిక ప్రాధాన్యం ఉన్న విశేషాలను చూసి ఆశ్చర్యపోతారు. కానీ ఈ గండికోట ప్రపంచంలో ఎనిమిది ప్రకృతి వింతల్లో ఒక వింతని చాలామందికి తెలియదు . గండికోట చుట్టూ ప్రవహించే పెన్నా నది, దీన్ని ప్రపంచ పటంలో నిలిపింది. ఇలాంటి ప్రక ృతి అదుతేాలు ప్రపంచంలో 8 ఉన్నాయి . అలాంటి ప్రక ృతి అదుతేంలో గండికోట కూడా ఒకటి. కొన్ని లక్షల సంవత్సరాల పాటు, కొండలు చుట్టూ ,రాళ్ల చుట్టూ నదులు ప్రవహించి వరదలతో ఉరవళ్ళు, పరవళ్లతో ఒక ఆకారాన్ని అంటే లోయ లేదా అగడ్త లాంటి ఆకారాన్ని ఏర్పాటు చేయడాన్ని విశేషంగా చెప్పుకుంటారు . ఇలాంటి అగర్త లేదా లోయలు ప్రకృతి సిద్ధంగా ఏర్పడినవి విదేశాల్లో తర్వాత మన దేశంలో గండికోట చుట్టూ ఉన్న పెన్నా నది మాత్రమే. గండికోట పటిష్టమైన ఒక రాతి పునాది చుట్టూ కట్టింది. పెన్నా నది ఈ రాతి పునాది చుట్టూ ప్రవహించడం వల్ల కొన్ని లక్షల సంవత్సరాలకి దానికి ఈ ఆకారం ఏర్పడిందని భూగర్భశాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అందువల్లనే ఇది ఒక విశేషం అయింది. రక్షణ పరంగా కూడా సహజ సిద్ధమైన అగర్త తో ఇది ఏర్పడింది . దీని చుట్టూ పెన్నా నది ప్రవహించడంతో గండి కోట ఒక అబేధ్యమైన కట్టడం గా నిలిచిపోయింది. ప్రపంచంలో ఇప్పటివరకు ఇలాంటి కట్టడాల్లో ఆరిజోనాలో ఉన్న ఫిష్ రివర్ కానియన్, మరియు చైనాలో ఉన్న టైగర్ లీడింగ్ గాడ్ ,మరియు ఆరిజోనాలోనే ఉన్న మరో గ్రాండ్ కాన్యన్ , ఆ తర్వాత ఫ్రాన్స్ లో ఉన్న గాడ్ ఆన్ కాన్యన్ , ఆ తర్వాత యాంటోలోప్ క్యానియన్, ఆ తర్వాత కౌబాయ్ అనే ప్రాంతంలో వేంస్కానియన్, ఆ తర్వాత ఆస్ట్రేలియాలో ఉన్న కింగ్ కానియన్, ఆ తర్వాత ఉన్న సమారియలోయ ,ఇవన్నీ ప్రక ృతి సిద్ధంగా ఏర్పడిన సహజ రక్షణ కవచాలు. వీటి తర్వాత గండికోట చుట్టూ సహజ సిద్ధంగా ఏర్పడ్డ పెన్నా నది వల్ల దీనికి కూడా ప్రపంచ పటంలో స్థానం లభించింది.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.



## వ్యవసాయ రంగానికి కేంద్ర బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి.

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** బడ్జెట్ లో కోతను నిరసిస్తూ కేంద్ర బడ్జెట్ పత్రాలు దగ్ధం చేసిన రైతులు , కార్మికులు. సిఐటియు కార్మిక సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతాంగ అభివ ృద్ధి కోసం వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేంద్ర బడ్జెట్లో కేటాయించాలని కోరుతూ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ గారు ప్రకటించిన కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధుల్లో కోతను నిరసిస్తూ కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి రామ చంద్రుడు, రైతు సంఘం నాయకులుశంకర్, సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాసులు, ఆళ్లగడ్డ నాయకులు రమేష్, ఆటో యూనియన్ నాయకులు లింగమయ్య, నరసింహులు, భాష తో పాటు రైతులు కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు మాట్లాడుతూ కార్మికులు పోరాడే సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేస్తూ పాటి స్థానంలో కార్మికులందరికీ నష్టం కలిగించే కేవలం నాలుగు లేబర్ కోడ్ లను ఏర్పాటు చేస్తుందని, వీటివల్ల కార్మికులందరికీ తీవ్రమైన నష్టం కలుగుతుంది అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో కార్పొరేట్ కంపెనీల లాభాలు పెంచే విధంగా వారికి వరాలు, రైతులకు శాపాలుగా బడ్జెట్ ప్రకటించారని, వ్యవసాయ అనుబంధ రంగాలకు గత బడ్జెట్ కంటే ఈ సంవత్సరం రు 5042 కోట్లు తక్కువగా కేటాయించిందని, కేవలం వ్యవసాయ రంగానికి గత సంవత్సరం కంటే రు 3905 కోట్లు తక్కువగా కేటాయించిందని, అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి గత సంవత్సరం కంటే రు3621 కోట్లు తక్కువగా కేటాయించిందని, ఎరువుల సబ్సిడీ కోసం గత కంటేరు 26500 కోట్లు తక్కువగా కేటాయించిందన్నారు. ఈ విధంగా వ్యవసాయ రంగంలో రైతాంగానికి అవసరమైన విత్తనాలు ,ఎరువులు ,మందులు, పంటల బీమా, మొదలగు వాటికి బడ్జెట్ తగ్గడం వల్ల వాటి రేట్లు విపరీతంగా పెరిగి రైతాంగం తీవ్రంగా నష్టపోతారు అన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి పరిశీలిస్తే కార్పొరేట్ల ఆస్తులు లక్షల కోట్లు పెరిగిపోతున్నాయని, రైతులు మాత్రం అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అందువల్ల రైతుల ఆత్మహత్యల నివారణ కోసం ఒక్కసారైనా రైతుల రుణమాఫీ చేయమని కోరితే ఒక పైసా కూడా మాఫీ చేయని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు 2022 ,,23,లో రు 170000కోట్లు2023,,24 లోరు209144కోట్లు రుణాలు మాఫీ చేసిందన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ఉన్న పరిమితిని పెంచిన ది కానీదేశంలో, మన రాష్ట్రంలో కూడ చిన్న సన్నకారు, కౌలు రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు ఇవ్వలేదు. కేవలం ధనికులకు, భూస్వాములకి ఈ కార్డు ద్వారా లబ్ధి చేస్తున్నారు. కావునరైతాంగ అభివ ృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంవెంటనే బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అధికంగా నిధులుకేటాయించాలని, రైతులుపండించిన అన్ని రకాల మంటలకు %జ%2౦50% ఫార్ములా ప్రకారం మద్దతు ధరలు నిర?యించి, చట్టబద్ధత కల్పించాలని కోరారు. పెరుగుతున్న వ్యవసాయ కార్మిక ల సంఖ్యను ద ృష్టిలో పెట్టుకొని గతం కంటే అధిక నిధులు బడ్జెట్లో కేటాయించాలని, పని దినాల సంఖ్య ,కూలీ రెట్లు పెంచాలని, రైతులందరి వ్యవసాయ పంట రుణాలను రద్దు చేయాలని కోరారు. కార్మికుల హక్కులకు నష్టం కలిగించే లేబర్ కోడ్లను రద్దుచేయాలని, కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ, రాబోయే రోజుల్లో కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆందోళనలో ప్రజలందరూ కలిసి రావాలని కోరారు . టి .రామచంద్రుడు జిల్లా సహాయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

## హెల్మెట్ లు విధిగా ధరించాలి



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 6పల్లె వెలుగు** ద్విచక్ర వాహన చోదకులకు విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ఎస్ ఐ ఎస్ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ హెల్మెట్లు ధరించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చునని అన్నారు. గురువారం స్టేషన్ పరిధిలోని రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని వివరించారు. హెల్మెంట్ ధరించడం ద్వారా ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చున్నారు. ప్రతి ఒక్కరు వారి కుటుంబానికి ఎంతో అవసరమని జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. నిబంధనలకు అనుగుణంగా నీ పత్రాలను అందుబాటులో ఉంచుకోవడమే కాకుండా హెల్మెట్ ధరించడంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం తప్పనిసరి అన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** నగరంలో ప్రజా అవసరాల ద ృష్ట్యా ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయనున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరంలో ప్రజల కోసం మరిన్ని ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు ఇంజినీరింగ్ అధికారులతో కలసి రైల్వే స్టేషన్, జగజ్జీవన్ రామ్ పార్కు ప్రాంతాల్లో కమిషనర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారని అన్నారు. ఈ మేరకు ప్రజల రద్దీ ఎక్కువగా ఉన్న రైల్వే స్టేషన్ తో మరి కొన్ని ప్రాంతాల్లో ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఈ మేరకు స్థల పరిశీలన చేశామని అన్నారు. వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, సర్వేయర్ కోటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.




## జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు..

### విద్యార్థినీలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం



**రుద్రవరం ; జనవరి 6 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థినీలు ఈ నెల 3,4 తేదీల్లో కడప జిల్లా మైదుకూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి జంప్ రోప్ పోటీల్లో స్పందన , రాజేశ్వరి, నర్మదా, వర్షిత లు గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటారు. రాష్ట్ర స్థాయిలో కనబరిచిన ప్రతిభకు విద్యార్థినిలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు అని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతో షంగా ఉందని తెలిపారు. ఈ నెల 11 న మహారాష్ట్ర నాసిక్ లో జరగబోయే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని వీరు పాల్గొంటారని పి. డి శ్రీనివాసులు తెలిపారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం 2 నామినేషన్లు దాఖలు..

### ఇంతవరకు మొత్తం 5 నామినేషన్లు దాఖలు..

**ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి,6 పల్లె వెలుగు** తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి గురువారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. ఏలూరు కలెక్టరేట్లో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారికి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన దిడ్ల వీరరాఘవులు, కాకినాడకు చెందిన కాట్రు నాగబాబులు ఒక్కోక్కరు ఒక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. అభ్యర్థులతో రిటర్నింగ్ అధికారి వారు ప్రమాణం చేయించారు. దీంతో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం నాటినుండి ఇప్పటివరకు మొత్తం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు,ఎన్నికల విభాగం తహసీల్దార్ చల్లన్న దొర తదితరులు ఉన్నారు.





## ఆక్రమణల కూల్చివేత

**బనగానపల్లె ఫిబ్రవరి 6 పల్లె వెలుగు .** మండల పరిధిలోని పెద్ద కోప్పర్ల గ్రామంలో సామూహిక మరుగుదొడ్ల స్థానంలో అక్రమించిన అక్రమ కట్టడాలను జెసిబి సహాయంతో పంచాయతీ అధికారులు సిబ్బంది కూల్చివేశారు. ఈవోపీఆర్డీ ప్రకాష్ పంచాయతీ స్థలాలు ఆక్రమణకు గురైనందున ఈ కార్యక్రమాన్ని చేపట్టారు అయితే ఆక్రమణదారుల నుండి ఎటువంటి వ్యతిరేకత రాకుండా ముందస్తుగా పోలీసుల సహకారంతో ఆక్రమణలను తొలగించారు తొలగింపు కార్యక్రమంలో పోలీసులు, పంచాయతీ కార్యదర్శి సచివాలయంసిబ్బంది పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించడం వలన మనతో పాటు మరో ఇద్దరికి ప్రమాదం జరగకుండా నివారించవచ్చును.





## హెల్మెట్ ధరించడం తలకు భారంగా భావించవద్దు, మన కుటుంబానికి భద్రత. జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ...

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** ద్విచక్ర వాహనదారులకులి హెల్మెట్ ఆవశ్యకతను వివరించి, ప్రతి ఒక్కరూ తప్పక హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేయాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి సంయుక్తంగా కోరారు గురువారం స్థానిక కొత్త బస్టాండు యస్ జెజియం ఉన్నత పాఠశాల వద్ద 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన హెల్మెట్ ర్యాలీని జిల్లా కలెక్టరు జెండా ఊపి ప్రారంభించి, హెల్మెట్లు ధరించి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ద్విచక్ర వాహనాలను స్వయంగా నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. జువ్వలపాలెం రోడ్డు శ్రీ అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వరకు ర్యాలీ సాగింది. పట్టణంలో పలువురు రెండు చక్రాల వాహన దారులకు హెల్మెట్ ర్యాలీతో మంచి ఆలోచన, స్ఫూర్తిని కలిగించాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యానికి చేరాలని, ఇంటి దగ్గర మీకోసం తల్లితండ్రులు, భార్య, పిల్లలు ఎదురు చూస్తారని జిల్లా కలెక్టరు హితవు పలికారు. రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వలన జరిగే మరణాలలో 70 శాతం కేసులు ఉంటున్నాయని అన్నారు. హెల్మెట్ ధరించడం తలకు భారంగా ఎంతమాత్రం భావించవద్దని, రోజూ జరుగుతున్న ప్రమాదాలను ఒకసారి పరిశీలించి తప్పక హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. మన జిల్లాలో మోటారు సైకిల్ మీద ముగ్గురు ప్రయాణాలు చేస్తున్నారని, ఇది చాలా బాధాకరం అన్నారు. మోటారు వాహనం చట్టం 129 సెక్షన్ ప్రకారం రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వాహనచోధకుల వివరాలను తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారిని మొదట హెచ్చరికతో వదిలి, హెల్మెట్ యొక్క ఆవశ్యకతను వివరించాలని, రెండవసారి కూడ హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే ఖచ్చితంగా మోటారు వాహన చట్టం 177 సెక్షన్ ప్రకారం వెయ్యి రూపాయలకు పైగా అపరాధ రుసుం విధించబడుతుందని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి 16 వ తేదీ నుండి జిల్లాలో ప్రతి రోజూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం మంచి శుభ పరిణామం అన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిలో ఆలోచన కలగాలని, వాహనం కొనుగోలు చేసినప్పుడే హెల్మెట్ కూడా తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రెండు చక్రాలు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఇద్దరు తోనే ప్రయాణాలు చేయాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీట్లు బెల్టులు, మద్యం సేవించకుండా నడిపి, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే మరణాల శాతం చాలావరకు తగ్గుముఖం పడతాయని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్పి వి.భీమారావు, జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమామహేశ్వర రావు, డీఎస్పీ ఆర్.జి.జయసూర్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కె.యస్.యన్.ప్రసాదు, సి.హెచ్.వి.రమణ, యం.రవికుమార్, యన్.యల్.యస్.లక్ష్మి,డి.సత్యనాణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.ఇ.ఇ.దానం, విజ్ఞాన వేదిక కన్వీనరు చెరుకువాడ రంగసాయి, స్వఛరేద సేవకులు అల్లు శ్రీనివాసు, ఆటో యూనియన్ ప్రెసిడెంటు ఇంటి సత్యనారాయణ, రవాణా శాఖ, పోలీసు, వివిధ శాఖల సిబ్బంది,పట్టణ విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## సికింద్రాబాద్ నియోజకవర్గం, బన్సీలాల్ డివిజన్, పద్మారావు నగర్ కాలనీలో శంకుస్థాపన కార్యక్రమం...!!!



**హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 06: బ్యూరో** హైదరాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గం బన్సీలాల్ డివిజన్‌లోని పద్మారావు నగర్ కాలనీలో రూ. 57.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న పార్క్ మరియు వి.డి.సి.సి రోడ్లకు గురువారం సనత్ నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ మరియు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హేమలత , జిహెచ్ఎంసి అధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడమే లక్ష్యమని డిప్యూటీ మేయర్ తెలిపారు.



## సరూర్ నగర్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి ఒక ఏడాది కఠిన కారాగార శిక్ష విధింపు



**హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 06: బ్యూరో** సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మైనర్ బాలికతో పరిచయం పెంచుకుని, ప్రేమ పేరుతో వేధిస్తూ, అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన %జతీ.చీ% 355/2020 కేసులో నిందితుడు జలపూర్ సాయి కిరణ్ %ం/శీ% కన్నయ్య, వయస్సు 20 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, కులం:రజక, నివాసం, బాలాజీ హిల్స్ మేడ్చల్ జిల్లా వాసికి పోక్సో చట్టం ప్రకారం ఒక ఏడాది కఠిన కారాగార శిక్ష విధించడం జరిగింది. సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో %ఖ/ా 354(ఱ) ఖూజ ఉ ంవష% 12 ఆఫ్ పోక్సో చట్టం మరియు సరూర్ నగర్ స్టేషన్ %ూజ చీ% 488/2018, అత్యాచారం మరియు పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్‌లోని గౌరవ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి అనగా 05/02/2025 తేదీన నిందితుడిని దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి ఒక ఏడాది కఠిన కారాగార శిక్ష మరియు రూ.2,000/- జరిమానా విధించబడింది మరియు బాధిత బాలికకు రూ.50,000/- పరిహారం అందించబడింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత వాదనలు వినిపించారు.

## ప్రభుత్వ సబ్సిడీతో సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి దరఖాస్తు చేసుకోండి

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి తిరుపతి నగరంలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండి %ూపీూ% 2.0 పథకం కింద ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 2 లక్షల 50 వేల ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి ఆసక్తి ఉన్న లబ్ధిదారులు మీ దగ్గరలో ఉన్న సంబంధిత వార్డు సచివాలయంలో అమెనిటి సెక్రెటరిని కలిసి, లబ్ధిదారుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, పాన్ కార్డు, కులం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, ల్యాండ్ డాక్యుమెంట్స్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ తదితర పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** డ్రైవర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఐ ఎస్ .లక్ష్మీనారాయణ హాజరై కేక్ కట్ చేయడం జరిగింది. డ్రైవర్ల అందరూ కలిసి ఎస్ఐ లక్ష్మీనారాయణ సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డ్రైవర్లు విధి నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు సెలోనే డ్రైవింగ్ చేయరాదు కానీ డ్యూటీకి మధ్య తగినంత నిద్ర ఉండవలెను మంచి ఆహారపు అలవాట్లతో ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని తెలియజేశారు. క్రమశిక్షణతో ఓపిక సహనముతో విధులు నిర్వర్తించాలని సూచించారు .చెడు అలవాటులకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. డ్రింక్ అండ్ డ్రైవ్ చేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ నాయకులు డ్రైవర్లు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య స్వచ్ఛసేవా కార్యక్రమం



**శ్రీశైలం ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** స్వఛ్ఛ శ్రీశైలంలో భాగంగా పారిశుద్ధ్య స్వఛసేవా కార్యక్రమము స్వఛసేవా కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ క్షేత్రపరిధిలోని పలు ప్రాంతాలలో విస్తృత పారిశుద్ధ్య చర్యలు స్వఛ్ఛ శ్రీశైలం నిర్వహణలో భాగంగా క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య స్వఛసేవా కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతి గురువారం కూడా ఈ పారిశుద్ధ్య స్వఛసేవా కార్యక్రమం నిర్వహించబడుతోంది. కాగా కార్యక్రమానికి ముందుగా రథశాల నుంచి అన్నప్రసాదవితరణ భవనం వద్ద గల ప్రసాదాల విక్రయకేంద్రం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. తరువాత ప్రసాద విక్రయకేంద్రాలు, ఆలయమాడవీధులు, క్యూకాంప్లెక్సు, సాక్షిగణపతి ఆలయం, హాటకేశ్వరం, శిఖరేశ్వరం మొదలైన చోట్ల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ స్వఛ్ఛ శ్రీశైలం కార్యక్రమములో భాగంగా ప్రతి గురువారం కూడా ఈ స్వఛసేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. క్షేత్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు స్థానికులు అందరు కూడా సహకరించాలన్నారు. అందరూ కూడా చెత్తాచెదారాలను నిర్దేశిత చెత్తబుట్టలలో మాత్రమే వేయాలన్నారు. పారిశుద్ధ్య స్వఛ్ఛ సేవా కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగింది. పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం శాఖాధిపతులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించడం జరిగింది. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీఎం. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, పలువురు సహాయకార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, పలు విభాగాల సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.



## పత్తిపంటను సీసీఐ ఫిబ్రవరి నెల వరకు సిసిఐ కొనుగోలు చెయ్యాలి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కన్వీనర్ ఎండి అంజాద్ పాషా



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 (పల్లె వెలుగు)** ములుగు జిల్లాలోని ప్రభుత్వ రంగ సంస్థ అయిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా. సీసీఐ ప్రతి పంటను ఫిబ్రవరి నెల వరకు రైతుల వద్ద కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కన్వీనర్ ఎండి అం జాద్ పాషా డిమాండ్ చేయడం జరిగింది. కాటన్ మిల్లుల వద్ద మిల్లు యజమానులు ప్రక్క జిల్లా లో సీసీఐ కొనుగోలు అయిపోయింది అనడం వలన రైతులు అభద్ర అభద్రత భావానికి గందర గోళానికి గురై ఆర్థికంగా వ్యాపార వ్యాపారుల వద్ద నష్టపోతున్నారని ఆరోపించారు. కావున కాట న్ కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వ అధికారులు ములుగు మార్కెట్ కార్యదర్శి పేపర్ ప్రకటన ద్వారా ఫిబ్రవరి నెల వరకు ఉంటుందని తెలియజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నరసయ్య లావణ్య రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు తీస్తున్న రాక్షస ప్రభుత్వం కాంగ్రెస్: ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి



**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 6 (పల్లె వెలుగు)** ఏటూరు నాగారం మండలం బుట్టాయి గూడెం గ్రామం కొత్తూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక లో భాగంగా నిర్వహించిన గ్రామ సభ లో లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేకపోవడంతో ఇదే గ్రామానికి చెందిన కుమ్మరి నాగేశ్వర్ రావు(నాగయ్య)మనస్తాపానికి చెంది అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా. ఓ వరంగల్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ నిన్న రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ములుగు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు శోక సంద్రంలో ఉన్న వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలి అని అలాగే ప్రభుత్వం కూడా వారి యొక్క కుటుంబానికి 25 లక్షల ఎక్స్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇది ప్రజా ప్రభుత్వం కాదు ప్రజల ప్రాణాలు తీస్తున్న రాక్షస ప్రభుత్వం అని అన్నారు కుమ్మరి నాగేశ్వరరావు గారి కుటుంబానికి ప్రభుత్వమే అన్ని విధాలుగా అండగా ఉండాలి అని డిమాండ్ చేశారు

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి





## హెల్మెట్ ధరించి ప్రమాదాల నుండి ప్రాణాలు కాపాడుకోవాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు ..ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ప్రమాదాల నుండి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపు నిచ్చారు. గురువారం జాతీయ రహదారి భద్రతా మాసోత్స వాల్లో భాగంగా హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించేం దుకు కొండారెడ్డి బురుజు నుండి ఏర్పాటు చేసిన ద్విచక్ర వాహన ర్యాలీని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ కొండారెడ్డి బురుజు నుండి సి.క్యాంపు వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని, హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ మీద ప్రయాణించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించా లన్నారు.. మన రక్షణ మనకు ఎంతో ముఖ్యమన్నారు.. మనం సక్రమంగా వెళ్తున్నా, ఒక్కోసారి అవతలి వ్యక్తి ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. చాలా మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలై చనిపోవడం జరుగు తోందన్నారు. అందువల్ల ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు..డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ తెలుసుకోవా లన్నారు.. రవాణా శాఖ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లు చేయడం జరుగుతోందని, అలాగే ఆర్టీసీ సిబ్బంది కూడా డ్యూటీ కి వెళ్లే ముందు ఫిట్ గా ఉన్నారా లేదా అని పరీక్షించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.. రహదారుల్లో ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకుంతున్నామన్నారు..బ్లాక్ స్పాట్స్ ను గుర్తించామని, నేషనల్ హై వేస్, ఆర్ అండ్ బీ శాఖల ఆధ్వర్యంలో స్పీడ్ బ్రేకర్స్, సోలార్ బ్లింకర్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.. ప్రమాదాల నివారణకు వాహనాలు నెమ్మదిగా నడపాలని ఈ సందర్భంగా కలెక్టర్ వాహన దారులకు సూచించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. నో పార్కింగ్ జోన్ లో వాహనాలను పార్కింగ్ చేయకూడదన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని, ప్రజలు తగిన సహకారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు..కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, డిటిసి శాంత కుమారి, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్టీవో, ఎపిఎస్పి, సివిల్, ఎఆర్, స్పెషల్ పార్టీ, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మృతదేహానికి నివాళి



బనగానపల్లె ఫిబ్రవరి 6 పల్లె వెలుగు అవుకు మండలం లింగంబోడు గ్రామానికి చెందిన బలిజ సంజీవుడు 65 (సంవత్సరాలు) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## నీటి కొరతకు సంభందించి ఫిర్యాదులు వస్తే సహించేది లేదు.



బేతంచెర్ల ఫిబ్రవరి 6 పల్లె వెలుగు నీటి కొరతకు సంభందించి ఫిర్యాదులు వస్తే సహించేది లేదు. డోన్ నియోజక వర్గం శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, బేతంచెర్ల పట్టణం లోగల ఆర్ %ఽ% బి గెస్ట్ హౌస్ నందు, బేతంచెర్ల మండల అధికారులు గురువారం నాడు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యంగా వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని మంచినీటి లభ్యతపై సంభంధిత అధికారులపైఎం ఎల్ఏ కోట్ల చర్చించడం జరిగింది. ప్రజలకు తాగు నీరు అందించడం పై, కోఆర్డినేషన్ పేరుతో అధికారులు సాకులు చెప్తే, సహించేది లేదని,మేఘా ఇంజనీరింగ్, నేషనల్ హైవే 340 బి, ఫారెస్ట్ మరియు రెవెన్యూ అధికారులు వారి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నీటి సమస్య తలెత్త కుండా తగు ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు ఘాటుగా ఆదేశించారు. వేసవిలో నీటి సమస్య పై తమకు ఎటువంటి ఫిర్యాదులు ప్రజల ద్వారా అందినచో, అధికారులపై వెంటనే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో నరసింహులు డోన్ మండల తహసీల్దార్ నాగమణి, బేతంచెర్ల మండల తహసీల్దార్ ప్రకాష్ బాబు,ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్, బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్, ఆర్డబ్ల్యూవో, వాటర్ గ్రిడ్ అధికారులు మరియు రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా ప్రగతి.. అదే పి-4 పాలసీ లక్ష్యం..!






## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జీరో పావర్టీ, పి-4 అమలు ప్రణాళికపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్

కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 : పల్లె వెలుగు ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటినీ ప్రగతి పథంలో నడిపించి.. అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో.. రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తోందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి.. రాష్ట్రం లో పేదరికాన్ని సమూలంగా దూరం చేసే దిశగా.. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయనున్న పి-4 ప్రణాళికపై.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగా హాలు నుండి.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జేసీ అదితిసింగ్, జెడ్పి సీఈవో ఓబులమ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సీఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబందిత అధికా రులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న ఉగాది నాడు ప్రారం భించ తలపెట్టిన పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పార్ట్నర్ షిప్) పాలసీ అమలు పై గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించడం జరుగు తోందన్నారు. అందులో భాగంగా జిల్లా జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అత్యంత ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొం దించుకోవాలన్నారు. ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు వివిధ రంగాల నిపుణులను భాగస్వామ్యం, వారి నైపుణ్యం, వనరులు, మార్గదర్శకత్వాన్ని పంచుకోవడం ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేపట్టి అత్యంత విజయవంతంగా నిర్వహించిన.. "జన్మ భూమి" కార్యక్రమం సూార్తిగా.. జిరో పావర్టీ, పి-4, నియోజకవర్గ విజన్ ప్లాన్ ను ఒక సమిష్టి శక్తిగా అమలు చేయాలన్నారు. అందుకు సంబం ధించి రాబోయే 30 రోజుల్లో, ప్రభుత్వం జీరో పావర్టీలో భాగం గా పి-4 విధానంపై అందరి ఆలోచనలు, అభిప్రా యాలను సేకరిస్తోందన్నారు. ప్రతి ఒక్కరి అవసరాలు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాన్ని రూపొందించడంలో ప్రతి ఒక్కరు అంతరాగేంగా చొరవ చూపాలన్నారు. ఈ ప్రణాళి కలో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ కోసం రూపొందించిన ప్రశ్నపత్రం సర్వేను ప్రణా ళికా విభాగం రూపొందిస్తుందన్నారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 7 నుండి 22వ తేదీ వరకు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వేలో జిల్లా పౌరులను భాగస్వామ్యం చేసే లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. స్వర? ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ.. రానున్న 5 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు



## నూతన కమాండెంట్‌ను కలిసిన నగరపాలక కమిషనర్



కర్నూలు పల్లె వెలుగు... ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ కర్నూలు రెండోవ బెటాలియన్ కమాండెంట్‌గా బాధ్యత చేపట్టిన ఎం.దీపిక పాటిల్‌ను నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం పటాలం పరిపాలన విభాగ కార్యాలయంలో కమాండెంట్‌ను కమిషనర్ కలిసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి తమ హక్కులను సాధించుకోవాలి..

### ఎం.పి బస్తిపాటి నాగరాజు

కర్నూలు పల్లె వెలుగు. బీసీలందరూ కలిసికట్టుగా ఏకతాటిపైకి వచ్చి తమ హక్కులను సాధించుకోవాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పిలుపునిచ్చారు.. పార్లమెంటులో బీ.సీ బిల్లు పెట్టడంతో పాటు కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఢిల్లీలో జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష?య్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఓబీసీ జాతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ దేశంలో బీసీ జనాభా గణనీయంగా పెరుగుతుందని, జనాభా అనుగుణంగా బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు... బీసీల హక్కుల కోసం ఆర్.కృష?య్య అలుపెరగని పోరాటం చేస్తున్నారని, ఆయన పోరాట ఫలితంగానే నేడు ఎంతో మంది బీసీలు ప్రజా ప్రతినిధులు గా కొనసాగుతున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాలకు చెందిన ఎం.పీలు, ప్రజాప్రతినిధులు, మరియు బీ.సీ సంఘం నాయకులు పాల్గొన్నారు..




## జర్నలిస్ట్ నుంచి అడ్వకేట్ స్థాయికి ఎదిగిన అల్లె రాము

### కోరుట్ల బార్ అసోసియేషన్ లో సభ్యత్వం పొందిన అడ్వకేట్ అల్లె రాము



హైదరాబాద్ పల్లె వెలుగు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన అల్లె మల్లయ్య - సుగుణ దంపతుల మూడో కుమారుడు అల్లె రాము జర్నలిస్ట్ నుంచి అడ్వకేట్ స్థాయికి అంచెలంచెలుగా ఎదిగారు. మొదటగా ఈనాడు దినపత్రిక లో, ఆ తర్వాత %ఎ%6 వెలుగు దినపత్రికలో దాదాపు 16 సంవత్సరాలుగా సీనియర్ జర్నలిస్ట్ గా, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీ.యూ.డబ్ల్యూ.జె.) (ఐ.జె.యూ అనుబంధం) జగిత్యాల జిల్లా సంయుక్త కార్యదర్శిగా పని చేశారు. అలాగే ఎంతో కష్టపడి వరంగల్ కాకతీయ విశ్వవి ద్యాలయం పరిధిలోని హన్మకొండ ఆదర్శ లా కాలేజీ లో న్యాయ శాస్త్రం అభ్యసించి 2022లో లా పట్టా పొందారు. 2023లో తెలంగాణ హై కోర్టు లోని బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో అడ్వకేట్ గా ఎన్రోల్మెంట్ కాబడినారు. ఇటీవల 2025 ఫిబ్రవరి 3వ తేదీ వసంత పంచమి శుభదినంన జగిత్యాల జిల్లా కోరుట్ల కోర్టులో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తన్నీరు శ్రీనివాసరావు, సెక్రటరీ సుతారి శ్రీనివాస్, ట్రెజరర్ చిలువేరి రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ తోట ఆంజనేయులు, ఏజీపీ గొనె రాజేష్ ఖన్నా , సీనియర్ అడ్వకేట్ కడకుంట్ల సదాశివరాజు, కొంపెల్లి సురేష్ , సంగ విజయ్ సాయి, అనాస్, అరుణ్, ప్రేమ్, ఉమా, దీప తదితరుల అడ్వకేట్ల సమక్షంలో సభ్యత్వం పొందారు. కోరుట్ల బార్ అసోసియేషన్ లో సభ్యత్వం పొంది కోరుట్ల కోర్టులో జూనియర్ న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోణార్క్ సెల్ పాయింట్ అధినేత మార్త శివకుమార్, తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టైగర్ అలీ నవాబ్ ఆధ్వర్యంలో అడ్వకేట్ అల్లె రాము ను శాలువాతో సన్మానించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉర్దూ పాఠశాలను మరొక పాఠశాలలో విలీనంపై నిరసన సెగ..

## బడి బయట నిరసన ప్రదర్శించిన ఎస్.ఎం.సి కమిటీ సభ్యులు, గ్రామస్తులు



చేజర్ల ఫిబ్రవరి 06 పల్లె వెలుగు.. : చేజర్ల మండల కేంద్రంలో ఉన్న ఏకైక ఉర్దూ పాఠశాలని సమీప దూరంలో ఉన్న మరియొక పాఠశాలను ను కలపడాన్ని వ్యతిరేకిస్తూ నెల్లూరు జిల్లా చేజర్ల మండలం తిమ్మాయపాలెం ఉర్దూ పాఠశాలలో బడి బయట నిరసన ప్రదర్శిస్తున్నటువంటి ఎస్.ఎం.సి కమిటీ సభ్యులు గ్రామస్తులు. తమ ఊరి బడిని మాకు ఇచ్చేయండి అంటూ నినాదా లు చేసి ఊరి ప్రజలు, సభ్యులు అందరూ ఏకగ్రీవంగా తిరస్కరించడం జరిగింది. చేజర్ల మండ లంలో ఉన్న ఏకైక ఉర్దూ ప్రాథమిక పాఠశాల ను దాదాపు 3 కి మీ ఉన్న చేజర్ల మెయిన్ ప్రాథ మిక పాఠశాలలో విలీనం చేయుటకు వీలులేదని తిమ్మాయపాళెం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఎటువంటి పరిస్థితులలో కూడా ఉర్దూ పాఠశాలను విలీనం చేయుటకు ఒప్పుకునే పరిస్థితి లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామం లోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వైస్ చైర్మన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు మొదలైన వారు పాల్గొన్నారు.

# జిల్లాలో సన్న, చిన్న కౌలు రైతులకు రుణాలు మంజూరులో సహకార సంఘాలు సహకారం అందించాలి



**4వ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం.**

**జిల్లాలోని సహకార రంగం బలోపేతం దిశగా కృషి చేయాలి.**

**జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ....**

భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు జిల్లాలో సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు సంబంధిత శాఖలు వారి భవిష్యత్తు కార్యాచరణతో పూర్తి స్థాయి నివేదికలను సమ ర్పించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కానా రేన్స్ హాల్లో కార్యాలయ 19 శాఖల అధికారులతో 4వ పశ్చిమగోదావరి జిల్లా సహకార అభివ ృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా పాల్గొన్నారు. జిల్లాలో 688 సహకార సంఘాలు ఉన్నాయని, వాటిలో 667 సంఘాలు పనిచేస్తున్నాయని, వీటిలో ప్రాథమిక వ్యవసాయ పరపతి ( పిఏసియస్ ) సంఘాలు 122 ఉన్నాయని, వీటిలో 121 సంఘాలకు కంప్యూటరీకరణ తుదిదశలో ఉందని, ఫిబ్రవరి 15వ తేదీలోగా పూర్తి చేస్తామని, అజెండా అంశాలను జిల్లా సహకార అధికారి యం.నాగరాజు, జిల్లా కలెక్టరుకు వివరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సహకార సంఘాల 2025 -26 ఏడాది యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కో-ఆపరేటివ్స్ గా ప్రకటిస్తూ, కోపరేటివస్ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. ఆ క్రమంలో ఆర్థిక బలోపేతం దిశగా విజన్ 2047 ను అనుసరించి అనుకూలత కలిగిన కార్యకలాపాలపై ప్రతిపాదనలు చేయాల్సి ఉందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పరచడానికి రుణాలు మంజూరు చేయడం ద్వారా కౌలు రైతులకు, పాడి పరిశ్రమ రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు అమలు చేస్తున్న పథకాల పురోగతి, జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన కార్యక్రమం వివరాల నివే దిక అందచేయాలని పేర్కొన్నారు. కో- ఆపరేటివ్ కమీషనరు మరియు రిజిస్ట్రారు ఆఫ్ కో- ఆపరేటివ్ సొసైటీస్ ద్వారా జిల్లాలో లక్ష్య కార్యక్రమాలు అమలు కోసం వార్షిక ప్రణాళికను సిద్ధం చెయ్యాలన్నారు. జనవరి నెలలో వార్షిక ప్రణాళిక పై చర్చ, ఫిబ్రవరిలో డిజిటలై జేషన్ కౌలు రైతులకు రుణాలు, మార్చిలో స్టూడెంట్సు అవగాహన కార్యక్రమాలు, ఏప్రిల్ నెల లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు, డ్వాక్రా సంఘాలతో సమా వేశా లు, మే నెలలో ప్యాక్స్ సొసైటీ శిక్షణ కార్యక్రమాలు, జూన్ నెల లో చేనేత సహకార సంఘాలకు, జూలైలో మత్స్య సహ కార సంఘాలకు, ఆగస్టు నెలలో జిల్లా కో-పరేటివ్ సహకార బ్యాం కు ఆధ్వర్యంలో ఆర్థిక చేకూర్పు, సెప్టెంబరులో యువతకు అవగాహన కార్యక్రమాలు, అక్టోబరు నెలలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యక్రమాలు, నవంబరు నెలలో సర్వీసు ప్రొవైడరు బ్యాంకింగు, క్రెడిట్ సొసైటీ సెమినార్, డిసెంబరు నెలలో డిసిసిబి ఆధ్వర్యంలో సహకార సంఘాలకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫలవంతమైన చర్యలు చేపట్టాలని అందుకు మండలానికి ఒక మోడల్ సహ కారం సంస్థను పరిగణ లోనికి తీసుకోవాలన్నారు. వ్యవసా యం, పశుపోషకుల కౌలుదారులకు డిసిసిబి ద్వారా రుణాలు నూరుశాతం అందించాలన్నారు. జిల్లాలోని అన్ని సొసైటీస్ లో అక్కడ అమలు చేస్తున్న కార్యక్రలపై ప్రత్యేక ద ృష్టి



సారించాలని అన్నారు. ఆర్థిక లావాదేవీలు నిర్వహించే వాటికి సంబంధించి నివేదిక మరియు అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో కంప్యూటరీకరణ ఫిబ్రవరి 15 వ తేదీ లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. సహకారం రంగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్స్, జనఔషధి ప్రతినెల పర్యవేక్షణ వుండాలన్నారు. జిల్లాలో పూర్తయిన 14 యంపియఫ్ సి గొడౌన్లు ను రైతులకు వాడుకులోకి తేవాలని, మిగిలిన 10 గొడౌన్లు మార్చి లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోఆపరేటివ్స్ కు సంబంధించి లక్ష్య సాధన దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆయా పథకాలు అందించుటలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఉభయ జిల్లాల డిసిసిబి జనరల్ మేనేజరు ఏ.మాధవి, జిల్లా సహకార అధికారి యం.నాగరాజు, సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు,డియస్ వో యన్.సరోజ,జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె.మురలీక ృష?,జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్. వి.యస్.వి. ప్రసాదు, మార్కెటింగు సహాయ ఇంజనీరు యం .శ్రీనివాసు, సహాయ రిజిస్ట్రారు టి.యస్.వి.యస్. హనుమంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ టెక్నికల్ అధికారి పి.రమేష్ నాయుడు, సంబంధిత వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు..

## ఎంపీపీ బుగ్గనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు.



బేతంచెర్ల ఫిబ్రవరి 16 పల్లె వెలుగు బేతంచెర్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో,ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి జన్మదిన వేడుకలను, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కలిసి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఎంపీపీ బుగ్గన నాగభూషణ రెడ్డికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి ఎంపీపీకిశుభాకాంక్షలు తెలియ జేశారు.శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం సిహెచ్సిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్.చలం రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, బుగ్గన మణిరెడ్డి, గూని నాగరాజు, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి పి.మురళీక ృష?, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, వైయస్సార్సీపి టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు,గొర్మానుకొండ గ్రామ సర్పంచ్ సర్పంచులు కోడె వెంకటేశ్వర్లు, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, చిన్న ఎద్దులన్న, పరమేశ్వరయ్య, బండకాటి వెంకటేశ్వర రెడ్డి, కౌన్సిలర్లు ఇబ్రహీం, సలీం,ఖాజా ,ఎంపీటీసీ తిమ్మయ్య, రవి, వైఎస్ఆర్సిపి నాయకులు బుగ్గన గోపాల్ రెడ్డి, వెంకీ రెడ్డి, మర్రికుంట మురళీధర్ రెడ్డి, పిక్కిలి మనోహర్ నాయుడు, మహేంద్ర,అల్తాఫ్, వలి భాష, బలరాముడు, శంకలాపురం రమణారెడ్డి, బొద్దుల రమేష్, కమ్మగిరి రాముడు, మహబూబ్ బాషా, ప్రవీణ్, సుంకన్న, గోపాల్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్ ధరించడం పై అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన





## జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు పల్లె వెలుగు .....కర్నూల్ నగరంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో 36వ, జాతీయ రోడ్డు మాసోత్సవాలు 21వ, రోజు కొనసాగుతున్నాయి, ఈ కార్యక్రమం డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు, ఆర్టీవో ఎల్ భరత్ చావన్ పర్యవేక్షణలో, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్రబాబు, ఎం వి సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో గురువారం కర్నూల్ రోడ్డు జాతీయ భద్రత మాసోత్సవాలలో భాగంగా హెల్మెట్ ధరించి బైక్ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హాజరై హెల్మెట్ ధరించడం పై అవగాహన ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. హెల్మెట్ ధరించి అవగాహన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ అవగాహన జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రారంభమై కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్, కలెక్టరేట్, సి క్యాంప్ సెంటర్, బళ్లారి చౌరస్తా వరకు కొనసాగింది, ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలో భాగంగా రోడ్డు భద్రత పై ప్రజలలో అవగాహన కల్పించేందుకే ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పౌరుడు తన భద్రతకు ట్రాఫిక్ నిబంధనలు పాటించలని ఆయన అన్నారు.క్షేమంగా వెళుతున్నా అవతలి వ్యక్తులు ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి బైక్ లు నడిపి ఇతరులను రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్నారన్నారు. ఈ ప్రమాదాలలో హెల్మెట్ ధరించకపోవడం వలనే తలకు ఎక్కువగా గాయాలు అయి రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారన్నారు. అందరూ ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నారన్నారు. నేషనల్ హైవే అథారిటి, ఆర్ %ఽ% బి శాఖలతో అవసరమైన చోట్ల సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయిస్తున్నామనీ తెలియజేశారు 6 నెలలలో ప్రణాళిక బద్దంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తామన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ భాద్యతగా హెల్మెట్ ధరించాలన్నారు. తలకు హెల్మెట్ ధరించడం వలన 90 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చున్నారు. తలకు హెల్మెట్ ధరించకపోవడం వలనే ఎక్కువ శాతం తలకు గాయాలయై రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారన్నారు. ప్రతి ఒక్క ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఇటీవలే హై కోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. కర్నూలు పట్టణంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపేవిధంగా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. తలకు హెల్మెట్ ధరించి ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేవిధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రహదారి భద్రత మనందరి భాధ్యత, జిల్లా ప్రజలు, మీడియా ప్రతినిధులు సహకరించాలనీ ఆయన కోరారు. నో పార్కింగ్ ప్రదేశాలలో వాహనచోదకులు వాహనాలు నిలపకూడదన్నారు. గత సంవత్సరాలలో కంటే ఈ 2025 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడతామన్నారు. మరిన్ని బ్లాక్ స్పాట్స్ గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామనీ తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో డిటిసి శాంతకుమారి, సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఆర్డీఓ సందీప్ కుమార్, అడిషనల్ కమాండెంట్ నాగేంద్రరావు, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, క ృష?మోహన్ , డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఆర్టిఓ అధికారులు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, ట్రాఫిక్ పోలీసులు, సివిల్ , ఎఆర్ , ఎపిఎస్పీ ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది, ఆయా షోరూం ల సిబ్బంది, డ్రైవింగ్ స్కూళ్ళ వారు సుమారు 700 మంది హెల్మెట్ ర్యాలీ లో పాల్గొన్నారు.





## పాఠశాలలు బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలు ఉండాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, పల్లె వెలుగు ...పాఠశాలలు బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలు ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. గురువారం పాఠశాలల బలోపేతం - రీస్ట్రక్చరింగ్ అంశం పై కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్ లో ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, కర్నూలు నియోజకవర్గ స్పెషల్ అధికారులతో, డిప్యూటీ విద్యాశాఖాధికారులతో, మండల విద్యాశాఖాధికారులతో కలెక్టర్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.. ఈ సందరరేగా కలెక్టర్ మండల విద్యా శాఖాధికారులతో మాట్లాడుతూ విద్యా శాఖ రూపొందించిన గైడ్లైన్స్ ప్రకారం పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలను రూపొందించాలని సూచించారు..ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, కర్నూలు నియోజకవర్గాలకు సంబంధించిన క్లస్టర్ల వారీగా పాఠశాలలు, విద్యార్థుల వివరాలను మండల విద్యా శాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు..సమావేశంలో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, డిఈఓ శామ్యూల్ పాల్, డిఆర్డిఎ పిడి నాగశివలీల, డి పి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..



## కర్నూలులో జరిగే రాయలసీమ మాలల యుద్ధ గర్జనను జయ ప్రదం చేయండి.

బేతంచెర్ల ఫిబ్రవరి 16 పల్లె వెలుగు పాలక ప్రభుత్వాలుఎస్సి వర్గీకరణ పేరుతో అన్నదమ్ముల లాగా కలిసి జీవనం సాగిస్తున్న దళితుల మద్య చిచ్చు పెట్టొద్దని గురువారం



బేతంచెర్ల పట్టణం ప్రభుత్వ ఆస్పత్రి దగ్గరున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గరకు మాల మహానాడునాయకులు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం గోడ పత్రికలను విడుదల చేశారు. ఇసందరరేగా మాల మహానాడు జెఎసి నాయకులు నాగరాజు, మద్దిలేటీ, రామ సుబ్బయ్య, సుమంత్, ముని స్వామిలు మాట్లాడుతూ ఈ నెల 23 వతేదీనకర్నూలులో జరిగే రాయలసీమ మాలల యుద్ధ గర్జనలో మాల సోదరులందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

# తరిగోపుల గ్రామంలో హెల్మెట్ వాడకంపై అవగాహన సదస్సు... డి.ఎస్.పి.






**ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. రోడ్డు భద్రత నియమావళి పాటించాలి. .... సీఐటీ సుబ్రమణ్యం.**

**జూపాడుబంగ్లా ,ఫిబ్రవరి: 6 : పల్లె వెలుగు** మండలంలోని మండల పరిధిలో తరిగోపుల గ్రామంలో గురువారం సాయంత్రం ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజనేయ ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా గ్రామ ప్రజలను ఉద్దేశించి డిఎస్పి రామాంజనేయ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. చాలామంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో తరచుగా రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాల పోగొట్టుకుంటున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రోడ్డు నియమాలు పాటించాలన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పాల్పడకుండా ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏదైనా అసాంఘిక కార్యక్రమాల గురించి ప్రజలకు తెలిసినట్లయితే స్థానిక పోలీసులకు తెలియపరచాలన్నారు. ప్రతి వాహనదారుడు కూడా లైసెన్స్ మరియు వాహనాల పత్రాలు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు రూరల్ సిఐ టి సుబ్రహ్మణ్యం, జూపాడు బంగ్లా ఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో మంత్రుల పనితీరును ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రుల పనితీరును సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి మండలి సమావేశంలో వివరించారు

డిసెంబర్ వరకు ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రులకు ర్యాంకులు

6వ స్థానంలో సీఎం చంద్రబాబు

8వ స్థానంలో నారా లోకేష్

మొదటి స్థానంలో ఫరూఖ్,

చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్

ఫైళ్లను వేగంగా క్లియర్ చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచన.

ఫైళ్ల క్లియరెన్స్ లో మొదటి స్థానంలో మంత్రి ఫరూక్ రెండో స్థానంలో కందుల దుర్గేశ్, మూడో స్థానంలో కొండపల్లి శ్రీనివాస్, ఆరో స్థానంలో సీఎం చంద్రబాబు, ఏడో స్థానంలో సత్యకుమార్ యాదవ్, 8వ స్థానంలో నారా లోకేశ్, 9వ స్థానంలో బీసీ జనార్దన్ రెడ్డి, 10వ స్థానంలో పవన్ కల్యాణ్, 11వ స్థానంలో సవిత, 12వ స్థానంలో కొల్లు రవీంద్ర, 13వ స్థానంలో గొట్టిపాటి రవికుమార్, 14వ స్థానంలో నారాయణ, 15వ స్థానంలో టీజీ భరత్, 16వ స్థానంలో ఆనం రాంనారాయణరెడ్డి, 17వ స్థానంలో అచ్చెన్నాయుడు, 18వ స్థానంలో రాంప్రసాదొడ్డి, 19వ స్థానంలో గుమ్మడి సంధ్యారాణి, 20వ స్థానంలో వంగలపూడి అనిత, 21వ స్థానంలో అనగాని సత్యప్రసాద్, 22వ స్థానంలో నిమ్మల రామానాయుడు, 23వ స్థానంలో కొలుసు పార్థసారథి, 24వ స్థానంలో పయ్యావుల కేశవ్, 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్

# అమెరికాలో అక్రమ వలస దారులను తిరిగి పంపడం పై రాజ్యసభలో చర్చ

**స్పందించిన విదేశాంగ మంత్రి జయశంకర్**

**న్యూఢిల్లీ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** అక్రమ వలసదారులను తిరిగి పంపడం పై స్పందించిన విదేశాంగ మంత్రి అక్రమ వలసదారులను తిరిగి స్వదేశానికి పంపుతోన్న తరుణంలో.. వారి పట్ల వ్యవహరిస్తున్న తీరుపై రాజ్యసభలో ప్రతిపక్షాలు గురువారం0 తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ రాజ్యసభలో స్పందించారు. అక్రమ వలసదారులను స్వదేశానికి పంపడం నేడు కొత్తేమి కాదన్నారు. ఇది ఆ దేశ ప్రామాణిక విధానమని ఆయన తెలిపారు. విమానంలో వారిని తిరిగి తీసుకు వస్తున్న తరుణంలో వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం మాత్రం సరికాదని మంత్రి జైశంకర్ అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై అమెరికా ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు. ఇదే సమయంలో.. చట్టబద్ధమైన ప్రయాణికులకు వీసాలను సులభతరం చేయడంతోపాటు .. అక్రమ వలసదారులపై కఠినమైన చర్యలు తీసుకోవడం ఉండాలన్నారు. అయితే మహిళలు, చిన్న పిల్లలతో ఈ విధంగా వ్యవహరించడం లేదని తమకు సమాచారం అందిందని తెలిపారు. మరోవైపు లోక్‌సభలో.. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న వారిని తిరిగి స్వదేశానికి పంపడంపై కాంగ్రెస్ ఎంపీలు మాణికం ఠాగూర్, గౌరవ్ గోగొయ్‌లతోపాటు కేసీ వేణుగోపాల్ ఇచ్చిన వాయిదా తీర్మానానికి సంబంధించి నోటీసులు అందజేశారు. అమ ృత్‌సర్‌లో బుధవారం సీ 17 యుద్ధ విమానంలో 104 మంది భారతీయ అక్రమ వలసదారులు యూఎస్ నుంచి తిరిగి వచ్చిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు యూఎస్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన వలసదారుల చేతులకు సంకెళ్లు వేశారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రతిపక్షాలు సైతం మండిపడుతోన్నాయి.



అమెరికానుంచి బహిష్కరణకు గురైన భారతీయుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు విమర్శించారు. అక్రమ వలసదారుల పట్ల వ్యవహరించిన తీరు పట్ల ఈ సందరరేగా వారు ప్రశ్నించారు. ఈ ప్రయాణంలో తమ చేతులకు సంకెళ్లు వేశారని.. అమ ృత్‌సర్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం తమ చేతులకు ఉన్న సంకెళ్లు విప్పారంటూ అక్రమ వలసదారులు పేర్కొన్నారు. అదీకాక ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్‌తోపాటు ఇతర ప్రతిపక్ష ఎంపీలు అమెరికా అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు నిరసనగా.. పార్లమెంట్‌లో ప్రదర్శన నిర్వహించారు. అలాగే మరికొంత మంది నాయకులు అయితే చేతులకు సంకెళ్లు ధరించారు.

## ప్రతి ఇంటా ప్రగతి లక్ష్యంగా జీరో పావర్టీ పి-4 పాలసీ అమలు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్**



**కర్నూలు, పల్లె వెలుగు** ...ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటినీ ప్రగతి పథంలో నడిపించి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జీరో పావర్టీ పి-4 పాలసీని అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లాకలెక్టర్ లతో జీరో పావర్టీ, ఎం ఎస్ ఎం ఈ సర్వే, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు అంశం పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కానారేన్స్ నిర్వహించారు.. రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించ తలపెట్టిన పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పార్ట్నర్ షిప్) పాలసీ అమలు పై తీసుకోవాల్సిన చర్యలపై సీ ఎస్ వివరించారు..ఇందులో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ సర్వే ను నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు.. అలాగే స్వర? ఆంధ్ర విజన్ 2047 లో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ను తయారుచేయాలని సీ ఎస్ ఆదేశించారు..ఇందుకోసం నియోజక వర్గానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు.. కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు భూమిని గుర్తించాలని, ఎమ్ ఎస్ ఎం ఇ సర్వే ను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని సి.ఎస్ ఆదేశించారు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జీరో పావర్టీ %ా%4 పాలసీ అమలులో భాగంగా పబ్లిక్ కన్సల్టేషన్ సర్వే నిర్వహణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు..అన్ని వర్గాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు..అలాగే నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.. వీడియో కానారేన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ బీసీల జనాభా లెక్కలు తేల్చాలి



**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంకట రాంబాబు**

**పాములపాడు ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** పాములపాడు మండలంలోని విలేకరు సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ బీసీల జనాభా లెక్కలు బ్రిటిష్ వాళ్ళు తప్ప ఇంతవరకు బీసీలు ఎంతమంది ఉన్నారని తేల్చి చెప్పలేదు అని ఆయన విమర్శించారు గత 30 సంవత్సరాల నుంచి ఎన్ని రాజకీయ పార్టీలు మారిన కూడా బీసీల తలరాతలు మారలేదు ఏ పార్టీ అయినా సరే బీసీలకు జెండాలు మోపిస్తారు తప్ప వారికి సొంత అజెండా పెడితే మాత్రం దూరం చేస్తున్నారు అని చెప్పారు స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు వచ్చినా కూడా బీసీలు ముఖ్యమంత్రుల స్థానం లేకపోవడం సిగ్గుచేటు కాబట్టి బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి బీసీ జనాభా లెక్కలు తేల్చే వరకు ఆయన ఉద్యమము చేపడుదాం అని చెప్పడం జరిగింది పాములపాడు మండలంలోని ప్రతి గ్రామ బీసీల కమిటీ ఏర్పాటు చేసి బీసీలను చైతన్యం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు అదే తరుణంలోని నంద్యాల కొత్త జిల్లా ఏర్పడింది నంద్యాల జిల్లాలో బీసీ భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ బీసీ విద్యార్థి సంఘం రాయలసీమ అధ్యక్షుడు కురువ సురేంద్ర మాట్లాడుతూ పాములపాడు మండలంలోని ఒకప్పుడు హాస్టల్ ఉండేది ఇప్పుడు తీసివేయడం జరిగింది మళ్లీ వాటిని పునర్ నిర్మించాలని డిమాండ్ చేయడం జరిగింది అలాగే కర్నూలు జిల్లాలో బీసీ హాస్టల్ సౌకర్యం సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు నూతన భవనాలను నిర్మించాలి అని డిమాండ్ చేస్తున్నారు ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు రాయపాటి మురళీ మోహన్, మద్దూరు రమేష్ పాల్గొన్నారు

## పదవ తరగతి హాస్టల్ విద్యార్థులకు కిట్లు పంపిణీ

**స్పెషల్ అధికారి నాగరాజరావు**



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని విద్యార్థిని విద్యార్థులకు మండల స్పెషల్ అధికారి నాగరాజరావు, అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్లూమ్ శాఖ ఆధ్వర్యంలో ఎస్ డబ్ల్యు హాస్టల్ విద్యార్థులకు 32 మందికి మరియు గురుకుల పాఠశాల హాస్టల్ విద్యార్థులకు 72 మందికి కిట్లు పంపిణీ చేశారు . ఈ సందరరేగా స్పెషల్ ఆఫీసర్ నాగరాజ రావు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి చదువు చెప్పిన ఉపాధ్యాయులకు మీ మీదే ఎన్నో ఆశలు పెట్టుకొని తాము కష్టపడి మీకు ఏ కష్టము రాకుండా మిమ్ములను చదివిస్తున్న మీ తల్లిదండ్రులకు మంచి పేరు వచ్చేలా చదివి భావితరాలకు ఆదర్శప్రాయులుగా నిలిచి కీర్తి గడించి దేశానికి గౌర్వ కారణముగా నిలవాలని కోరారు . అనంతరం విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ పరీక్షా ప్యాడ్ ,పెన్ను, పెన్సిల్ కంపాస్, స్కేల్, షాప్నర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి. చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో డి. గోపిక ృష?, డిప్యూటీ తాసిల్దార్ నాగన్న, ఎస్ డబ్ల్యు హాస్టల్ వార్డెన్ ఉమాదేవి, గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఫిలమోన్, ప్రసన్నకుమార్, పిడి విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## కులాయినీటి పాత పైప్ లైన్ తొలగించి, కొత్త పైపులైనుకు శ్రీకారం చుట్టిన సర్పంచ్





**పాములపాడు ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** పాములపాడు:-పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో 200 మీటర్ల మంచి నీటి పైప్ లైన్ చిలింపట్టి లిక్ కావడంతో గ్రామ సర్పంచ్ చింతల.నారాయణ పాత పైప్ లైన్ జెసిపి సహాయంతో తొలగించి, కొత్త పైపులైన్ వేయడం జరిగింది. ఈ సందరరేగా మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల. నారాయణ మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో గ్రామ ప్రజలకు నీటి సమస్య కారణంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో కొత్త పైప్ లైన్ వేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కారం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు చింతల. కుమార్ స్వామి, వాటర్ మ్యాన్ ఆంజనేయులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మద్దులేటీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎంఎల్ఎ కోట్ల.

**బేతంచెర్ల ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష?వ క్షేత్రం, లక్షలాది మంది ఆరాధ్య దైవం అగు శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి అమ్మవార్లను గురువారం డోన్ నియోజక వర్గ శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శ్రీ స్వామి అమ్మ వార్లను దర్శించు కున్నారు. ఉప కమిషనర్ %ు% శ్రీ మద్దులేటీ నరసింహ స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు ఆలయ సిబ్బందితో కలిసి ఆలయ మర్యాదలతో ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డికి స్వాగతం పలికారు. శ్రీ స్వామి వారి ఆశిస్సులు కోట్లకు ఎల్ల వేళలా ఉండాలని శ్రీ లక్ష్మీ ఘన మద్దులేటీ స్వామి చిత్ర పఠాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య టిడిపి ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారు వేట ఉత్సవ పల్లకిని మోసిన మాజీ ఎంపీ గంగుల..



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పారు వేట ఉత్సవాలలో భాగంగా పారువేట ఉత్సవ పల్లకి గురువారం మాజీ రాజ్యసభ సభ్యుడు గంగుల ప్రతాపరెడ్డి కి చెందిన ప్రతాప్ థియేటర్ వద్దకు చేరుకుంది. ఈ సందరరేగా స్వామివారికి కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారు గ్రామోత్సవానికి వెళ్లే సమయంలో భక్తిశ్రద్ధలతో స్వామివారి పల్లకిని మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి పల్లకిని మోసి సాగనంపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందరరేగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.


## 66 వ భీష్మ ఏకాదశిని విజయవంతం చేయండీ



**కొత్తపల్లి:పల్లె వెలుగు** సరస్వతీ క్షేత్రమైన కొలనుభారతీదేవి ఆలయంలో నిర్వహించే 66వ భీష్మ ఏకాదశిని విజయవంతం చేయాలని కాకనూరు శ్రీ శారదా పీఠం పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి స్వామి అన్నారు గురువారం మండలంలోని శివపురం గ్రామ శివారుల్లో కొలనుభారతీదేవి ఆలయాన్ని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పురోహితులు ఆయనకు ఆలయ సాంప్రదాయానుసారం పూర?కుంభంతో స్వాగతం పలికారు. ఆయన సరస్వతీదేవి అమ్మవారికి కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతీ వంటి విశేషపూజలు చేసుకొన్నారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించి భీష్మ ఏకాదశికి ఆలయసిబ్బంది సహాకారం అందించాలని కోరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఈఓ రామలింగారెడ్డిని కోరామన్నారు. ఈనెల 9,10 లలో ప్రతి ఏటా మాదిరిగానే కాకనూరు శారద పీఠం వ్యవస్థాపకుడు సద్గురువు సరస్వతి నారాయణస్వామి ఆశీస్సులతో కొలనుభారతిదేవి ఆలయంలో 66వ భీష్మ ఏకాదశిని నిర్వహిస్తున్నామన్నారు. 9 వతేదిన ద్వాదశి రోజున సాయంత్రం ప్రదోశ కాలంలో అమ్మవారికి విషేషముగా మంగళ వాయిద్యములతో అమ్మవారికి కొలువు, అర్చన, వేదపారాయణం, మహామంగళ హారతి, తీర్ధ ప్రసాదాలు, రాత్రి ఉపన్యాసములు ఉంటాయన్నారు. 10 వతేదిన త్రయోదశి రోజున ఉదయం అమ్మవారికి మంగళవాయిద్యములచే మేలుకొలుపు, పంచామృత అభిషేకం, అలంకరణ, మహానివేధన, శ్రీ లక్ష్మీగణపతి హోమము, శ్రీ చండీ హోమం, శ్రీ మహాసరస్వతి హోమం, తీర్ధ ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తులు అందరు పాల్గొని భీష్మ ఏకాదశిని విజయవంతం చేయాలని కోరారు.

## మొండి బకాయిలు చెల్లించండి

### -ఎస్బిఐ మేనేజర్ పవన్ కుమార్



**కొత్తపల్లి:పల్లె వెలుగు** మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఎస్బిఐ లబ్ధిదారులు తమ మొండి బకాయిలు చెల్లించాలని స్టేట్ బ్యాంక్ మేనేజర్ పవన్ కుమార్ అన్నారు. ఈ సందరరేగా వారు విలేకరులతో మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న స్టేట్ బ్యాంక్ లబ్ధిదారులు స్టేట్ బ్యాంకులో ఉన్న మొండి బకాయిలు చెల్లించి కొత్త రుణాలు పొందాలి అన్నారు. మొండి బకాయిలు 31- 12- 2023 సంవత్సరం వరకు ఉన్న మొండి బకాయిలు 283 మంది బకాయి దారుల నుంచి సుమారు 1.36 లక్షల వరకు బకాయిలు ఉన్నాయి అన్నారు. ఈ బకాయిలు రుణ సమాధానం పథకం కింద మార్చి చివరిలోగా చెల్లిస్తే రెండు నెలలు గడిచిన కొత్త రుణాలు తీసుకోవచ్చు అన్నారు. అలాగే కొన్ని గ్రామాల్లో ఉన్న రైతులు భూమిలేని వారు రుణాలు పొందారని అలాంటివారు మొండి బకాయిలు చెల్లిస్తే ఆ బకాయిలో 50% వరకు రాయితీ ఉంటుంది అన్నారు. పాత బకాయిదారులకు 15% నుంచి 70 శాతం వరకు వారి బకాయి సంవత్సరాలను బట్టి రాయితీ వర్తిస్తుంది అన్నారు. రైతులందరూ, ఖాతాదారులు వన్ టైం సెటిల్మెంట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. రుణాలు తీసుకుని అనారోగ్య పరిస్థితుల వల్ల మరణిస్తే అలాంటివారికి 50% రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య క్యాష్ ఇంచార్జి రాజశేఖర్ ఉన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి పల్లకికి పూజలు నిర్వహించిన: భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 6పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పారు వేట ఉత్సవాలలో భాగంగా పారువేట ఉత్సవ పల్లకి భూమా కిషోర్ రెడ్డి కాంప్లెక్స్ తెలుపు దగ్గరికి పల్లకి చేరుకుంది ఈ సందరరేగా స్వామివారికి కుటుంబ సభ్యులతో కలిసి వైకాపా సీనియర్ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు



## ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదని దుకాణదారులకు హెచ్చరిక

### ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి.



**మహానంది ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** – ప్రజా అవసరాల దృష్ట్యా,దుకాణాలకు వచ్చి పోయే వారితోపాటు,రాకపోకలు సాగించే వాహనదారులకు ఇబ్బందికర పరిస్థితులు కలిగిస్తే,తగిన చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. గురువారం సాయంత్రం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట యందు దుకాణదారులతో మాట్లాడుతూ ఇష్టానుసారంగా వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలపరాదన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా,నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే వాహనాలను పెట్టుకొని వ్యాపారం చేసుకోవాలని వ సూచించారు. ఒకవేళ వాహనాలు నిలిపితే,ఆ దుకాణదారులదే బాధ్యత అన్నారు.

## పారువేట ఉత్సవ పల్లకికి ఏవి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు పూజలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** ఆళ్లగడ్డలో గత 3 రోజులుగా సాగుతున్న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పార్వేట పల్లకి మంగళవారం సాయంత్రం రాష్ట్ర విత్తనాభి వృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి స్వగృహం వద్దకు చేరుకుంది. ఈ సందరరేగా బుధవారం ఏవి సుబ్బారెడ్డి దంపతులు కుమార్తెలు అల్లుళ్ళు ధర్మ తేజ, జాహ్నవి, బోండా సిద్ధార్థ జస్వంతి, మరియు చరిష్మ లతో కలిసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి, జ్వాల నరసింహస్వామి లకు పూలమాలలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీనరసింహ స్వామి పారువేట పల్లకిని మోస్తున్న 200 మందికి నూతన వస్త్రాలను అందజేశారు. అలాగే దాదాపు 600 మంది భక్తులకు ఏవి కుటుంబ సభ్యులు భోజన వసతిని కల్పించారు. అనంతరం గ్రామోత్సవానికి వెళ్తున్న స్వామివారి పల్లకిని ఏవి సుబ్బారెడ్డి అల్లుళ్ళు ధర్మతేజ బోండా సిద్ధార్థ లతో కలిసి భక్తిశ్రద్ధలతో పల్లకిని మోసారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ప్రజలు పాడిపంటలు సమృద్ధిగా పండి సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి ఈ సందరరేగా తెలిపారు..

## కేంద్ర సంకీర్ణ ప్రభుత్వం పనితీరు బేస్ :మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** ✓ కేంద్రంలోని సంకీర? ప్రభుత్వం పనితీరు బేస్ గా ఉందని మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి పేర్కొన్నారు గురువారం ఆయన పట్టణంలోని జిపిఆర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో సంకీర? ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పేద మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు చేసే విధంగా ఉందని ప్రధానంగా ఆదాయపు పన్ను 12 లక్షల వరకు సడలింపు చేయడం శుభసూచకమని ఆయన అన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఆధ్వర్యంలో ఆదాయ పన్ను వెసులుబాటు వల్ల మధ్యతరగతి వారికి ఆదాయపన్ను మిగులుతుందన్నారు అలాగే ప్రపంచవ్యాప్తంగా ప్రధాని మోడీకి అపూర్వమైన ఆదరణ లభించిందని ప్రపంచ దేశాల్లో ఐదవ స్థానంలో నిలిచిందని భారతదేశానికి అన్ని రంగాల్లో పేరు ప్రతిష్టలు తెచ్చిన ప్రధానిగా నరేంద్ర మోడీ చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ సమావేశంలో వైకాపా సీనియర్ నాయకులు గంగుల సుదర్శన్ రెడ్డి గంగుల ఫణీంద్ర రెడ్డి ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అమర్నాథ్ రెడ్డి కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి నాసారి వెంకటేశ్వర్లు నా సారీ లక్ష్మి నరసింహ ప్రసాద్ ,మాదం చెన్నయ్య ,మాదం కిషోర్ సుధాకర్, గంగుల అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో 215 టన్నుల యూరియా..



**వెలుగోడు ఫిబ్రవరి 06 పల్లె వెలుగు** వెలుగోడు మండలం నందు 11 వ రైతు సేవ కేంద్రంలో మరియు సొసైటీల నందు 210 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ రబీలో సాగు చేసిన వరి పంటకు అవసరం మేరకు మాత్రమే యూరియాని వినియోగించాలని, సిఫారసు కన్నా అధికంగా వినియోగించిన పంటకి నష్టం చేకూరని ఏఓ తెలిపారు. వరి పంటకు యూరియాని ఒక్కసారిగా కాకుండా రెండు మూడు దఫాలుగా ఎరువులు వేసుకోవాలి, మండలంలోని రైతు సేవ కేంద్రాల్లో అవసరం మేరకు యూరియా అందుబాటులో ఉన్నదని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.

## శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయండి

### -అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం




**బనగానపల్లె ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** శ్రీ మహాశివరాత్రి పర్వదినం సంద`రరేగా యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలను జయప్రదం చేద్దామని ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రుడు అన్ని శాఖల అధికారులతోఅన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా ఈవో మాట్లాడుతూ యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జరుగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అన్ని సౌకర్యాలు భక్తులకు కల్పించడం జరుగుతుందని ఈ . బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు అందరము సమన్వయంతో పని చేద్దామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో రమణయ్య, ఈవోపీఆర్డి బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, యాగంటి పల్లె ఉపసర్పంచ్ మౌలీశ్వర్ రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ సాయి కృష?, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై దుగ్గిరెడ్డి, డాక్టర్ శివ శంకరుడు, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, చిన్ను దేవుడు, విద్యుత్ శాఖ అధికారులు తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అక్కనపల్లిలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడులు

### రూ.3, లక్షల పైబడి నగదు,8 బైక్లు, 17 సెల్ ఫోన్లు స్వాధీనం...

### 18 మంది పేకాటరాయుళ్లు అరెస్టు



**అనంతపురం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ పరిధిలోని అక్కనపల్లి గ్రామ శివారులో కొత్తగా నిర్మిస్తున్న అపార్ట్ మెంట్ మొదటి అంతస్తు గదిలో పేకాట ఆడుతున్న 18 మందిని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుండీ రూ.3,09,390/ నగదు,8 బైక్లు, 17 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మెరుపు దాడిలో ఏఎస్పీతో పాటు అర్బన్ సి.ఐ సాయి ప్రసాద్, తాడిపత్రి రూరల్ అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్ ఎస్సై కాటయ్య, అర్బన్ ఎస్సై గౌస్ బాష మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అరెస్టయిన 18 మంది పేకాటరాయుళ్లు కూడా తాడిపత్రి, పరిసర ప్రాంతాలకు చెందిన వారు. వీరందరిపై కేసు నమోదు చేశారు



## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం : మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తిమ్మరుసు నాయుడు




**బనగానపల్లె ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి తిమ్మరుసు నాయుడు అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం బనగానపల్లె మండలం ఎనకండ్ల గ్రామంలో ఉన్న మై హోమ్ సిమెంటు ఫ్యాక్టరీ నందు కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తిమ్మరసు నాయుడు మాట్లాడుతూ వాహనాలలో ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనందారులు హెల్మెంట్ ధరించాలని వారు కోరారు. అదేవిధంగా ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూ దదని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, బనగానపల్లె అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్, మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సలాం గారిని సన్మానించిన సర్పంచ్, యర్రగుంట్ల వైసీపీ నేతలు.



**శిరివెళ్ల :** నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం గారికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సిరివెళ్ల మండలం ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన సర్పంచ్ వైసీపీ నాయకులు ప్రముఖులు అబ్దుల్ సలాం గారికి పట్టు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు. ఎర్రగుంట్ల గ్రామంలోని సర్పంచ్, వార్డు మెంబర్లు ఇతర వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా బసాపురం అబ్దుల్ సలాం గారిని సన్మానం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు వైసీపీ సీనియర్ నాయకునిగా గంగుల ప్రధాన అనుచరునిగా ఉన్న అబ్దుల్ సలాం గారికి వరుసగా జిల్లా ఉపాధ్యక్ష పదవి వరించడం హర్షించదగ్గ విషయమని సర్పంచ్ అయ్యలూరి సుభాన్ వలి పేర్కొన్నారు.వైసిపి పార్టీకి గంగుల క్యాడర్ కు అందుబాటులో ఉంటానని సన్మానం చేసిన ప్రజా ప్రతినిధులకు నాయకులకు కార్యకర్తలకు అబ్దుల్ సలాం కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వ్యాపారాల గుర్రప్ప బి యూసుఫ్ ఎంఎండి రఫీ ఏ రఫీ ఎం కాజా హుస్సేన్ సలాం తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పదిమంది వాహనదారులకు జరిమానా..



**మహానంది ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** సరైన ధ్రువపత్రాలు లేని పదిమంది వాహనదారులకు జరిమానాలు విధించినట్లు మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని నంద్యాల – గిద్దలూరు జాతీయ రహదారి బోయలకుంట్ల ఆర్చి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించా లన్నారు.వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు,లైసెన్సులు కలిగి ఉండాలని,లేని యెడల జరిమానాలు విధిస్తామని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడప రాదన్నారు.త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది,చంద్రశేఖర్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ వద్ద వ్యాపారులకు అవగాహన.




**కాప్రా ఫిబ్రవరి పల్లె వెలుగు 06 బ్యూరో** డిప్యూటీ కమిషనర్ కాప్రా సర్కిల్ ఆదేశాల మేరకు గురువారం నుండి వీక్లీ మార్కెట్ల వద్ద మార్కెట్ వ్యాపారస్తుల సౌకర్యార్థం మరియు పట్టణ పారిశుద్ధ్య చర్యలలో భాగంగా మున్సిపల్ వాహనాలను ఏర్పాటు చేసి మార్కెట్ వ్యాపారస్తులకు అవగాహన కల్పించి మార్కెట్ వ్యాపారస్తుల వ్యాపార నిర్వహణలో భాగంగా వెలువడే చెత్తాచెదారము మిగిలిన కూరగాయల లాంటి వ్యర్థాలను స్వఛరేదంగా వ్యాపారస్తులే వచ్చి వారి వ్యర్థాలను ఈ మున్సిపల్ వాహనాలకు అందించవలసిందిగా ఏర్పాట్లు చేయనైనది అందులో భాగంగా ఈరోజు మహేష్ నగర్ రాధిక రోడ్డు ప్రాంతంలో ప్రతి గురువారం జరిగే వానాత్తపు సంత లో ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కాప్రా సర్కిల్లో 26 వారాంతపు మార్కెట్లో ఉన్నాయని వీటిలో హై టెన్షన్ రోడ్డు కాప్రా లో జరిగే హౌసింగ్ బోర్డ్ ప్రధాన రహదారిలో మల్లాపూర్ శివ హోటల్ వద్ద జరిగే మార్కెట్లు దాదాపు 300 మంది వ్యాపారులతో జరిగే పెద్ద మార్కెట్లు ,ప్రతి మార్కెట్లో ఈ యొక్క వాహనాల ఏర్పాటు ద్వారా చెత్తాచెదారాన్ని రోడ్డుపైన పడవ వేయకుండా ట్రయల్ అండ్ ఎర్రర్ కింద ముందు పెద్ద మార్కెట్ల వద్ద మరియు మధ్య రకం మార్కెట్ల వద్ద ఈ వాహనాలు ఏర్పాటు చేసి రాత్రి లోపు వాహనదారులకు మరియు పాదచారులకు మరుసటి రోజు ఇబ్బంది కలగకుండా ఈ ఏర్పాట్లు చేసినట్టు డిప్యూటీ కమిషనర్ జగన్ గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం కు సంబంధించిన సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ జవాన్లు కృష? రాజన్ రామకృష? మరియు ఎస్ ఎఫ్ ఏ శిరీష కే లక్ష్మి అరవింద్ ఇంచార్జ్ ఎస్ ఎఫ్ ఏ అంజలి మిరియాల సాయిలు గౌస్ పరమేష్ మరియు పారిశుద్ధ సిబ్బంది పాల్గొని మధ్యాహ్నం నుండి మరియు మైకుల ద్వారా మార్కెట్ వ్యాపారస్తులకు సమాచారాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులందరూ ఆ ప్రాంత పారిశుద్ధ్యనికి సహకరించవలసిందిగా తెలియజేశారు.



## పర్యాటక రంగంలో పెట్టుబడులకు అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి

**సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన అమెరికాకు చెందిన మాక్సీ హొటల్స్ గ్రూప్ ఇన్వెస్టర్స్**

**సరైన ప్రతిపాదనలు, ప్రణాళికలతో వస్తే ప్రభుత్వం తరపున సహకరిస్తామని ఇన్వెస్టర్లకు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**

**పీపీపీ తమ విధానమని తెలిపిన మంత్రి దుర్గేష్..**

**పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, ప్రభుత్వం తరపున అందిస్తున్న రాయితీలపై మంత్రి దుర్గేష్ వివరణకు ముగ్దులైన పెట్టుబడిదారులు**



**అమరావతి: చీఫ్ హీరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్ లో మంత్రి ఛాంబర్ లో అమెరికాకు చెందిన మ్యాక్సీ హొటల్స్ కు సంబంధించిన పెట్టుబడిదారులు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక రంగంలో ప్రధానంగా అతిథ్య(హాస్పిటాలిటీ) రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని వారు మంత్రితో అన్నారు. మాక్సీ హొటల్స్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయని, పర్యాటకులకు విలాసవంతమైన సౌకర్యాలు కల్పించడం తమ ధ్యేయమన్నారు. జాతీయంగా, అంతర్జాతీయంగా తమ హొటల్స్ విస్తరించి ఉన్నాయని వారు వివరించారు. అనంతరం పర్యాటక రంగ అభివృద్ధిలో పీపీపీ విధానంలో ముందుకు వెళ్తున్నామని, పర్యాటక రంగానికి రాష్ట్రంలో పరిశ్రమ హోదా ఉందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరించారు. అదే విధంగా నూతన పర్యాటక పాలసీ విధి విధానాలు, ప్రభుత్వం తరపున అందిస్తున్న రాయితీలను మంత్రి దుర్గేష్ వివరించారు. మంత్రి కందుల దుర్గేష్ వివరణతో పెట్టుబడిదారులు ముగ్దులయ్యారు. ఈ సందర్భంగా పెట్టబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్స్ ఆసక్తి కనబరచగా అందుకు మంత్రి దుర్గేష్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సరైన డీపీఆర్, ప్రణాళికలతో వస్తే ప్రభుత్వం తరపున సహకరిస్తామని మంత్రి కందుల దుర్గేష్ భరోసానిచ్చారు. ఇటీవల పర్యాటక రంగంలో రూ.1200కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, 8 కంపెనీలతో ఎంఓయూలు చేసుకున్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. అంతర్జాతీయ పర్యాటకులను సైతం ఆకట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు..

## మంత్రి సీతక్క చొరవతో... చర్లపల్లి నాలా కబ్జాలపై కదలిన ప్రభుత్వ యంత్రాంగం



**రాష్ట్ర యంగ్ లీడర్స్ ఉపాధ్యక్షుడు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్, చర్లపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నిమ్మల భాను తేజ గౌడ్,చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ఆందోళనతో కదిలిన యంత్రాంగం.**

**కాప్రా ఫిబ్రవరి పల్లె వెలుగు 06:** కాప్రా మండల తహసిల్దార్ సుచరిత ఆదేశాల మేరకు ఆర్ఐ, సర్వేయర్లు, ఇరిగేషన్ అధికారులు ఆక్రమణలు జరిగిన చోటికి చేరుకుని విచారణ చేపట్టారు. ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ 3 వ డివిజన్ చర్లపల్లి పరిధిలోని చిన్న చెర్లపల్లి నుండి ఐజి కాలనీ వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో ఉన్న నాలా కల్వర్టు ఆనుకొని అక్రమ నిర్మాణాలపై నిన్న గాంధీభవన్ లో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందించిన రాష్ట్ర యంగ్ లీడర్స్ ఉపాధ్యక్షుడు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్. వెంటనే మంత్రి సానుకూలంగా స్పందించి బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నవారు ఎంతటి వారైనా ఉపేక్షించబొమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, నాళాలు అనుకొని ఉన్న బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్రతిష్టాత్మకంగా హైడ్రాను నియమించడం జరిగింది.అని పేర్కొన్నారు, బఫర్ జోన్ లోని అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది, మంత్రి ఆదేశానుసారం ఇరిగేషన్ ఏఈ సుధీర్, కాప్రా మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ ,మండల సర్వేయర్ మహేందర్, సంబంధిత అధికారులు కబ్జాకు గురైన స్థలానికి చేరుకొని ప్రాథమిక విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలు, నిర్మాణాదారులపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు...



## దుద్యాల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**-మండల వ్యవసాధికారి కే మహేష్**



**కొత్తపల్లి: పల్లె వెలుగు** మండలంలోని దుద్యాల గ్రామం నందు గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమన్ని మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి హేమలత పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నివారణకు ఎకరానికి వేప నూనె 10000 పి పి ఎం 200 మిల్లీలీటర్లు ఎకరానికి పిచికారి చేసుకోవాలని అలాగే ఎకరానికి 25 పసుపు ,25 నీటి రంగు జిగురు అట్టలు పొలములో పెట్టుకోవాలని, అవసరాన్ని బట్టి రసాయనిక పురుగు మందులైన ఎసిఫేట్ 300 గ్రాములు ఇమిడా క్లోపరేడ్ 80 మీ లీ లేదా ఎసిటామిప్రియేడ్ 40 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.అలాగే రబీలో పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు మరియు ఈ కేవైసీ చేయించుకోవాలని రైతులకు తెలిపారు.పాడి పంటలు మాసాంతపు పత్రిక కొరకు రైతులు రూ" 300 చెల్లించి ప్రతి నెల మ్యాగజైన్ పొందవలెనని రైతులకు తెలిపారు, వీటిలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, నూతన వంగడాలు యొక్క వివరాలు పంటల యాజమాన్య పద్ధతులు ఉంటాయని తెలిపారు.ఖరీఫ్ సీజన్ నందు కందులు వేసినా రైతులు కందుల కొనుగోలునకై రైతు సేవ కేంద్రం నందు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో లింగస్వామి రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## రాయలసీమ మాలల యుద్ధ గర్జన మహాసభను పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి-మాల మహానాడు



**పాములపాడు ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** -మండల కేంద్రమైన పాములపాడులోని, కమ్యూనిటీ హాల్ దగ్గర ఈనెల 23న కర్నూలులో జరిగే రాయలసీమ మాలల యుద్ధ గర్జన మహాసభను పెద్ద సంఖ్యలో మాలలు పాల్గొని,విజయవంతం చేయాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, కెవిపిఎస్ మండల కార్యదర్శి మేకల.రాజు, మాల మహానాడు నాయకులు కే.బాలస్వామి, బి.తిమ్మయ్య, కే.శేఖర్,ఏం.రాజు, ఏసన్న,తదితరు నాయకులు కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే. అంకన్న, తదితర నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలోని, ఎస్ టి బి సి కాలేజీ గ్రౌండ్ లో ఈనెల 23వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు హలో మాల చలో కర్నూలు నినాదంతో మాలల యుద్ధగర్జన మహాసభకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఉన్న మాల ప్రజలు, మేధావులు, కళాకారులు, ఉద్యమ నేతలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, సత్తా చూపాలని పిలుపునిచ్చారు. నా దేశ సమస్యలకు, నా జాతి సమస్యలకు మధ్య సంఘర్షణ వస్తే ముందు నా జాతికి ప్రాముఖ్యత ఇస్తానని, నేను నా దేశం ఈ రెండింటిలో నా దేశమే నాకు ముఖ్యమైనది అని ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారన్నారు. స్వాతంత్రం రాక పూర్వం నుండి మా ఘనమైన చరిత్ర ఉందని, మాల జాతి రక్తసంబంధికులందరికీ ఉద్యమ జై భీమ్ లతో పేరుపేరునా ఆహ్వానం పలుకుతున్నామన్నారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు రవి, యాకోబు, సిద్దయ్య, రాజశేఖర్, ఇస్కాల ఎం.జాన్ బాబు, డక్కా. శ్రీకాంత్, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## చోరీ కేసులో నిందితుల అరెస్టు




**బనగానపల్లె ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** పట్టణంలోని కొండపేట ఇల్లూరు కొత్తపేట గ్రామం లో చోరీలకు పాల్పడిన బుడత మనోహర్, కోగిన కుమారి అనే నిందితులను అరెస్టు చేసి వారి నుండి 1,70,000 విలువగల మూడు తులాల బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి పట్టిలను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు నగదును దొంగలు దోచుకెళ్ళకుండా యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పారువేట ఉత్సవ పల్లకికి భూమా విఖ్యాత్ రెడ్డి, భార్గవరామ్ పూజలు..



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలో జరుగుతున్న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారువేట ఉత్సవాలలో భాగంగా గురువారం మధ్యాహ్నం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాసం వద్దకు చేరుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారువేట పల్లకికి భూమా కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు భార్గవరామ్ వారి కుటుంబ సభ్యులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. అనంతరం భూమా కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన కైంకర్యం నిర్వహించారు.

# ఎర్రచందనం స్మగ్లర్స్ అరెస్ట్.





## 4.20 కోట్ల ఎర్రచందనం స్వాధీనం.

**తిరుపతి. చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** ఎనిమిది మంది అంతరాష్ట్ర ఎర్రచందనం దొంగలను అరెస్ట్ చేసి సుమారు నాలుగు కోట్ల రూపాయల విలువగల ఆరు టన్నుల ఎర్రచందనం స్వాధీనం చేసుకున్నామని రెడ్ సాండర్ టాస్క్ ఫోర్స్ హెడ్ సుబ్బారాయుడు తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాబడిన సమాచారం మేరకు ఐదో తేదీన తెల్లవారు జాము అడవి సిబ్బందితో కలిసి అన్నమయ్య జిల్లా వీరభద్ర మండలం అన్నమయ్య డివిజన్ సాని పాయ కొమిటోని చెరువు సమీపంలో కొందరు ఎర్రచందనం దుంగలను లోడు చేస్తూ అది గమనించిన ట్రాన్స్పోర్ట్ పోలీసులు వారిని వెంబడించి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని గా మిగిలిన వారు పారిపోయినట్లు రాస్పోర్ట్ పోలీసులు అక్కడ పరిశీలించగా 8 మంది వ్యక్తులు తెచ్చిన హుండాయ్ కంపెనీ ఏపీ 12 ఎఫ్ 81 49 కారు బజాజ్ కంపెనీకి చెందిన ఏపీ 03%షీ% 92 32 పల్సర్ మోటార్ సైకిల్ వాటితో పాటు పది ఎర్రచందనం దుంగలు ఎనిమిది మంది ముద్దాలను విచారించగా తమిళనాడు రాష్ట్రం తిరువన్నమలై జిల్లాకు చెందిన వారీగా గుర్తించి ఈ కేసుల వారిని అరెస్టు చేశామన్నారు ముద్దాయిలు తెలిపిన విచారణలో భాగంగా స్టార్ స్పోర్ట్స్ పోలీసులు తిరుపతి జిల్లా పోలీసులు కలిసి కరా?టక రాష్ట్రం హొస్పేట తాలూకా కటీకనిల్లి గ్రామ సమీపంలో నీలగిరి తోటలో దాచి ఉంచిన 1085 ఎర్రచనా దొంగలను స్వాధీనం చేసుకుని తిరుపతి టాస్క్ ఫోర్స్ కు తరలించామన్నారు పట్టుబడిన మొత్తం 195 ఎర్రచందనం దుంగలు విలువ సుమారు 4 .20 కోట్ల ఉంటుందని అంచనా ప్రధాన మాగ్లర్ను అరెస్ట్ చేయడానికి దర్యాప్తు కొనసాగుతుందని ఈ కేసును చేయించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఆపరేషన్ నందు పాల్గొన్న అధికారులు మరియు సిబ్బందికి రివార్డు రివార్డులు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్ సుబ్బరాయుడు వారిని అభినందించారు







# విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ వైఎస్ జగన్

**మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్**

**అలాంటి వ్యక్తికి ఇతరుల్ని నిందించే హక్కు లేదు**

**రాజకీయాల్లో కూడా జగన్ విఫల విద్యార్థి అని నిరూపించుకుంటున్నారు**

**గతాన్ని మరచిపోయే వ్యక్తికి రాజకీయాల్లో భవిష్యత్తు ఉండదు**

**అధికారం లేకపోవడంతో జగన్ భ్రమల్లో బతుకుతున్నారు**

**జగన్ ప్రెస్ మీట్‌పై ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పదునైన కౌంటర్**

**సిఎం చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా నడిపించే దార్శనికతకు బ్రాండ్ అంబాసిడర్**

**అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మరే ఇతర రాజకీయ నాయకుడికి సాధ్యం కాని 'విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్' అనే ఘనతను సంపాదించారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో ధ్వజమెత్తారు.

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని విధాలా పూర్తిగా నాశనం చేశారని మండిపడ్డారు. అధికారాన్ని కోల్పోవడంతో పార్టీని వీడుతున్న నాయకుల్ని, కార్యకర్తల్ని నిలబెట్టుకోవడానికి మళ్లీ అధికారంలోకొస్తాననే భ్రమలు కల్పించడానికి విఫల ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తిరిగి అధికారంలోకి వస్తాననే కలలుకంటున్న భ్రమల బాధితుడు జగన్ అని ఆరోగ్య మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ అభివరి?ంచారు. చంద్రబాబు గత పాలనపైనా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 8 నెలల ప్రభుత్వ పనితీరుపై జగన్ చేసిన ఆరోపణలను మంత్రి బలంగా తిప్పికొట్టారు. చంద్రబాబు పాలనా తీరు, తన పాలనా తీరు పై తాను ఈరోజు ప్రెస్ మీట్లో వివరణ ఇచ్చాక , భవిష్యత్తులో చంద్రబాబుకు ఎవరూ ఓటేయరన్న జగన్ వ్యాఖ్యలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. జగన్ రెడ్డి ప్రెస్ మీట్ గురించి ప్రస్తావించిన శ్రీ సత్యకుమార్ యాదవ్... వైఎస్ జగన్ తాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశానన్న విషయాన్ని పూర్తిగా విస్మరించారని, గతం మరిచిన రాజకీయ నాయకులకు భవిష్యత్తు ఉండదని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాజకీయాల్లో కూడా ఒక విఫల విద్యార్థి అని అభివరి?ంచారు. స్కూల్, కాలేజీల్లో చదివే రోజుల్లో ఆయన బ్యాడ్ స్టూడెంట్‌గా ఉన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంక్షేమం, అభివృద్ధి రంగాలలో తన పాలనను పదేపదే సమర్థించుకోవడానికి జగన్ రెడ్డి ప్రయత్నించారని, కానీ గత సంవత్సరం ఎన్నికల్లో ప్రజలు అతన్ని పూర్తిగా తిరస్కరించి నిజం ఏమిటో నిరూపించారని మంత్రి అన్నారు. తదుపరి ఎన్నికల్లో ప్రజలు తనను ఆదరిస్తారని జగన్ రెడ్డి నమ్మడం అంటే పగటి కలలు కనడమేనని అన్నారు. జగన్ రెడ్డిలా కాకుండా, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా నడిపించే దార్శనికతకు బ్రాండ్ అంబాసిడర్‌లా ప్రసిద్ధి చెందారని సత్యకుమార్ యాదవ్ చెప్పారు. రాజ్యాంగ విలువలు, కృషి, యువతకు అవకాశాలు సృష్టించే నిజమైన స్ఫూర్తితో చంద్రబాబు ముందుకు వెళ్తున్నారన్నారు. ప్రజాస్వామ్యం పట్ల చంద్రబాబుకు ఉన్న నిబద్ధత గురించి కూడా మంత్రి గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి ఐదేళ్ల విధ్వంసం తర్వాత, రాష్ట్రం అప్పుడు కోల్పోయిన విలువైన

సమయాన్ని, అవకాశాలను తిరిగి అందిపుచ్చుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆరోగ్య మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రం ఆకర్షించిన రూ.6 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు, రాజధాని అమరావతి ప్రాంతంలో త్వరితగతి అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, పోలవరం నిర్మాణాన్ని వేగవంతం చేయడం, 20 లక్షల ఉద్యోగాల సృష్టికి నిర్దిష్ట ప్రణాళికలు, మౌలిక సదుపాయాల మెరుగుదల మొదలైన అంశాలను మంత్రి ప్రస్తావించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ పూర్తి మద్దతుతో, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 'బ్రాండ్ ఆంధ్రప్రదేశ్' పందిరి కింద రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. అత్యంత కీలకమైన ప్రజారోగ్యాన్ని కూడా జగన్ తీవ్రంగా విస్మరించాలని



వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాన్ని ఆరాటంగా ప్రకటించారు గానీ, ఆ ఐదేళ్లలో సాధించిన పురోగతి అత్యంత ఘోరంగా ఉందన్నారు. ఆరోగ్య రంగంలో 'నాడు-నేడు' కింద చేపట్టిన పనుల విషయంలో కూడా ఇదే జరిగిందని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి ఐదేళ్ల పాలనలో చెప్పిన మాటలకు, చేతలకు మధ్య పొంతనే లేదని మంత్రి స్పష్టం చేశారు. ఏ ఒక్క హామీ విషయంలోనూ చెప్పినట్టు నడుచుకున్న సందర్భం ఒక్కటి కూడా లేదని విమర్శించారు. జగన్ ప్రకటించిన ఏ హామీ కూడా నెరవేరలేదు కాబట్టి, నవరత్నాలన్నీ రాళ్లుగానే మిగిలిపోయాయన్నారు. శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యంగంగా స్పందించారు. అటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనా తీరును విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# ప్రభుత్వం ప్రవేట్ రంగం ప్రజల భాగ్యస్వామితోనే రాష్టం అభివృద్ధి సాధించగలదు



## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి 'పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్' (పి-4) ఒక కీలకమైన సాధనమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ పేర్కొన్నారు సచివాలయం నుంచి గురువారం సాయంత్రం ఆయన జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కానారేన్స్‌లోమాట్లాడుతూ, ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, ప్రజల భాగస్వామ్యంతోనే రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధిని సాధించగలదని అన్నారు. పి -4 ప్రాముఖ్యతను ఆయన వివరిస్తూ, ఇది వనరుల సద్వినియోగానికి, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందని, ప్రజల భాగస్వామ్యం, జవాబుదారీతనం పెంచుతుందని తెలిపారు. పేదరిక నిర్మూలన, విద్య, వైద్యం, ఇతర సామాజిక సేవలలో మెరుగుదల, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధి వంటి లక్ష్యాలను పి-4 ద్వారా సాధించవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్లు వారి జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ఒక జిల్లా అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని, వారు స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి విజన్ యాక్షన్ ప్లాన్ తయారీ, అమలులో పని చేస్తారని చెప్పారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో నోడల్ అధికారికి సహాయంగా ఆరుగురు సభ్యుల బృందం ఉంటుందని, ఈ బృందంలో గ్రామ సచివాలయాల నుండి



ఐదుగురు, స్కిల్ డెవలప్మెంట్ నుంచి ఒక యువ నిపుణుడు ఉంటారనీ చెప్పారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయా అధికారులకు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, డిపిఓ బి.అరుణ శ్రీ, పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, సర్వే అధికారీ శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల లో నాణ్యత పాటించాలి




**మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 06:** అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో కొనసాగుతున్న ఆర్సీసీ పైపులైన్ నిర్మాణ పనులను ఆమె గురువారం పరిశీలించారు. ఈ సందరరేగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ మరియు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మహానంది క్షేత్రంలో నాగుపాము ప్రత్యక్షం పడగ విప్పి ఆటాడిన సర్పం..



**మహానంది ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** మహానంది క్షేత్రం ముందు భాగంలో నాగుపాము ప్రత్యక్షమైంది.గురువారం సాయంత్రం సుపథం మండపంలో నాగుపాము భక్తులకు కనిపించింది.స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు నాగుపామును చూసి ఓకింత భయాం దోళనతో పాటు తన స్వామివారి దర్శన భాగ్యం కోసం వచ్చిందా అన్నట్లుగా ఉండడంతో ఆశ్చర్యస రంగా తిలకించారు.దేవస్థానం సిబ్బంది స్థానిక స్నేక్ క్యాచర్ మోహన్ కు సమాచారం అందించగా వెంటనే అతడు అక్కడికి చేరుకుని పామును పట్టుకొని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలేశారు.



# వైభవంగా శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు ప్రారంభం

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏడు రోజుల పాటు జరుగనున్న ఈ తెప్పోత్సవాల్లో సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు శ్రీ కోదండరామస్వామివారు తెప్పపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు మొదటిరోజు సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు తెప్పపై పుష్కరిణిలో విహరించారు. మొత్తం ఐదు చుట్లు తిరిగి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అదేవిధంగా శుక్రవారం శ్రీ పార్థసారథిస్వామివారు తెప్పలపై ఐదు చుట్లు తిరిగి భక్తులను అనుగ్రహిస్తారు.ఈ సందరరేగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డెప్యూటీ ఈవోలు శ్రీమతి శాంతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ధనంజయ, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డివిజన్ లో కార్పొరేటర్ పర్యటన



**మల్కాజ్గిరి పల్లె వెలుగు 06: బ్యూరో** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహార్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పర్యటించడం జరిగింది. ఈ సందరరేగా కాలని వాసులు రోడ్డు సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ ఈ శ్రీకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్,నారాయణ,మల్లేష్ గౌడ్,జాన్,కేసి రెడ్డి,ముత్యం రెడ్డి,కిషోర్,శ్రీనివాస్ రెడ్డి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీగా అధికారిపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**జిల్లా సంక్షేమ అధికారి**

**అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు**

**చేస్తూ మహిళా శిశు సంక్షేమ శాఖ ములుగు**

**జిల్లా పరువు తీస్తున్న వారిపై శాఖా పరమైన**

**చర్యలు తీసుకోవాలి : కూచన శిరీష**

ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 6 పల్లె వెలుగు

గత 15 రోజుల నుండి వరుసగా పత్రికల్లో తప్పుడు ఆరోపణలు చేపిస్తూ మానసికంగా నన్ను వేధిస్తున్నరు .

నీతి నిజాయితీతో చిత్తశుద్ధితో ఉద్యోగం చేస్తున్న నన్ను వరుసగా ఒక ప్రణాళికతో ఆరోపణ స ృష్టిస్తూ మహిళా శిశు సంక్షేమ శాఖ యొక్క గౌరవానికి భంగం కలిగేలా వ్యక్తిగతంగా నాపై చెప్పలేని పదజాలంతో దూషణ చేస్తున్నారు ఇదంతా కావాలని చేస్తున్నారు జిల్లా సంక్షేమ అధికారిని : కుచన శీరిష విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ నేను ఎప్పుడూ కూడా బాధ్యతలు కావాలని అడగలేదు నాకు డిపార్ట్మెంట్ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నప్పటికీ కొందరు కావాలని కుళ్ళు కుతంత్రాలతో ఇదంతా చేస్తున్నారు, వివిధ శాఖలను సమన్వయం చేస్తూ పనులలో పురోగతిని సాధించినప్పటికీ ఈ నాలుగు నెలల్లోనే వివిధ కార్యక్రమాలు విజయవంతంగా చేస్తూ శాఖపరమైన పనులు చిత్తశుద్ధితో చేస్తున్నప్పటికీ కొన్ని పత్రికల్లో తప్పుడు వార్తలు రాపిస్తున్న సూత్రధారులు పాత్రధారులు రెండు నెలల క్రితం వచ్చిన సిడిపిఓ ( ఎఫ్ ఏ సి ) ద్వారా అసత్య ఆరోపణలు చేపిస్తూ నా యొక్క వ్యక్తిగత జీవితానికి మరియు నాయొక్క ఉద్యోగ పనులకు భంగం కలిగిస్తూ నన్ను మానసిక వేదనకు గురిచేస్తూ విధులకు ఆటంకం కలిగించే విధంగా వారి శక్తి యుక్తులను ఉపయోగిస్తూ శాఖకు భంగం కలిగిస్తూ జిల్లాకు చెడ్డపేరు తేవడానికి ప్రయత్నిస్తున్నారు. కావున నేను డిడబ్ల్యూఓ అదనపు బాధ్యతలు నిర్వహించడానికి సుముఖంగా నేను లేను నిజనిర్ధారణ జరిగే వరకు సిడిపిఓ గానే కొనసాగుతానని తెలియజేస్తూ నాకు డి డబ్ల్యూ ఓ అదనపు బాధ్యతలనుండి విముక్తి కలిగించి ఇన్ని రోజులుగా నా పైన అసత్య



ఆరోపణలను చేస్తున్న వారిపై విచారణ కమిటీ నిజ నిర్ధారణ చేసి సూత్రధారులు పాత్రధారుల పైన శాఖ పరమైన చర్యలు తీసుకొవాలని కలెక్టర్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను కోరుతున్నాను.

## గౌడుల జనాభాను తక్కువ చూపడం సరికాదు:

## తోటకూరి శ్రీకాంత్ గౌడ్



ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 6పల్లె వెలుగు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కుటుంబాలు ఎక్కువగానే ఉన్నాయని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను అణచి వేసేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. గౌడన్నలు వారి కుటుంబ సభ్యులు ప్రతి నియోజకవర్గంలో 20వేల నుంచి 30వేల వరకు ఉంటారని అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తక్కువ చేసి చూపడం ఎంత వరకు సమంజనమని ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు సమాచారాలతో బీసీలను దర్కాల్సిన వాటాలను అగ్రవరా?లకు దోచిపెట్టడమేనని విరుచుకుపడ్డారు. ఉన్నది ఉన్నట్లుగా చూపడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు . తప్పుడు లెక్కలు చూపి బీసీలను మోసం చేయడం సరివాదున్నారు. తెలంగాణలో గౌడుల జనాభా మీరు చూయించింది 16 లక్షలు గత ప్రభుత్వం చూపించిన దాంట్లో 20 లక్షలు అంటే పది సంవత్సరాలు గడిచిన తర్వాత మా గౌడుల జనాభా ఏమాత్రం పెరగలేదా అని మండిపడ్డారు. సమగ్ర కుటుంబ సర్వేతో బీసీలకు న్యాయం జరుగుతుందని బీసీలు ఊహించారు. అనుకున్నదొకటి.. అయిందొక్కటి. బీసీలకు విద్య, ఉద్యోగావకాశాలను దెబ్బతీసేందుకే ఇలా చేశారు. బీసీలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ది వారికి లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చూపిస్తామని శ్రీకాంత్ గౌడ్ అన్నారు

## అమర వీరుని కుటుంబానికి ఆర్థిక సహాయం



పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 06:- బాపట్ల నివాసి అమర వీర సైనికుడు షేక్ రజ్జు బాషా కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన రాష్ట్ర సైనిక్ వెలేర్ సంచాలకులు బ్రిగేడియర్ వి వెంకటరెడ్డి (రిటైర్డ్) గారు మరియు ఉమ్మడి జిల్లాల మాజీసైనికుల సంక్షేమ అధికారి శ్రీమతి గుణశీల గారు థి 06 ఫిబ్రవరి 2025 (బాపట్ల అర్బన్) గత సంవత్సరం 04 జులై 2024 న జమ్మూ కాశ్మీర్ లో షేక్ రజ్జు బాషా గారు వీర మరణం పొందిన విషయం అందరికి తెలిసినదే. వారి కుటుంబ పరిస్థితుల కారణంగా వారికీ పెన్షన్ మంజూరు కావటంలో ఏర్పడిన విలంబనాన్ని రాష్ట్ర సైనిక్ వెలేర్ సంచాలకులు బ్రిగేడియర్ వి వెంకటరెడ్డి %ువీ% (రిటైర్డ్) గారు మరియు ఉమ్మడి జిల్లాల మాజీసైనికుల సంక్షేమ అధికారి శ్రీమతి గుణశీల గారు పరిష్కరించి వారికి ఆర్థిక సహాయాన్ని అందచేశారు. సైనికుని తల్లి కి సంచాలకులు వారు 50 వేలు మరియు భార్యకు జిల్లా ఉమ్మడి మాజీసైనికుల సంక్షేమ అధికారి శ్రీమతి గుణ శీల గారు 25 వేలు విలువగల చేక్కులను అందించారు. కుటుంబ విషయాలను తెలుసుకొని ఐక్యతతో కలసి మెలసి సాగాలని వారిని ధైర్య పరచారు. త్వరలోనే వైద్య మరియు కాంటీన్ సంబంధిత సేవలనుకూడా అందిస్తామని తెలియచేశారు. ఈ విషయంలో మొదటి నుండి సేవలందిస్తున్న రాష్ట్ర ఎక్స్ సర్వీసెస్ లీగ్ మరియు బాపట్ల జిల్లా మాజీసైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ ను మరియు వారి అసోసియేషన్ కమిటీ వారిని అభినందించారు. %దీజుటౌ% కోశాధికారి మరియు %ూజుాజూ% బాపట్ల జిల్లా జనరల్ సెక్రటరీ వెలిచర్ల వంశీకృష?, యూసుఫ్ బాషా పోస్టల్ డిపార్ట్మెంట్ %ు% రజ్జు బాషా మేనల్లుడు, బాబు షేక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



కీసర పల్లె వెలుగు ఫిబ్రవరి 06: వేసవి యాక్షన్ ప్లాన్ కింది పనుల కారణంగా కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కీసర సబ్ స్టేషన్ నుండి 11 కావేవి ఫీడర్ 11: 00 నుండి 02:00%ాటీ% వరకు, కవర్ చేయబడిన ప్రాంతాలు: కీసర గుట్ట గ్రామం, అశ్విత కళాశాల, మిషన్ భగీరథ సేవ, అంకిరెడ్డి ఎన్‌క్లేవ్. కీసర ఏ ఈ ఎస్.మురళీ కృష్ణ?

## మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి.: జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశాం.**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మినీ జాతరను విజయవంతం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**



ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6( పల్లె వెలుగు) ఈ నెల 12 నుండి 15 వరకు మేడారం గ్రామంలో జరగనున్న మినీ మేడారం జాతరను విజయవంతం చేయడానికి భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. గురువారం తాడ్వాయి మండలం లోని మేడారం లో పలు శాఖల అధికారులతో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన గదులను పరిశీలించిన అనంతరం గద్దెల ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు.వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రం చేయించాలని డిపిఓను ఆదేశించారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాటు చేయడమే కాకుండా మ్యాట్లను ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్, డిపిఓ దేవరాజ్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# నామినేటెడ్ పదవులలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు





అమరావతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 పల్లె వెలుగు ఏపీ క్యాబినెట్ సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో అత్యంత కీలకమైన నిర?యం తీసుకున్నారు నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది ఈ నిర?యంతో బీసీలకు కీలక పదవులు దక్కే అవకాశం ఉంది సమయంలో మీటర్ పోస్టుల్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు 50% రిజర్వేషన్ కల్పిస్తూ 2019లో చేసిన చట్టాన్ని వెనక్కి తీసుకుంటూ నిర?యం తీసుకున్నారు స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కు డైనమిక్ క్యూ మేనేజ్మెంట్ సిస్టం ప్రవేశపెట్టే ప్రతిపాదనపై క్యాబినెట్ చర్చించింది అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈనెల 24 నుండి ప్రారంభించేలా ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర?యించినట్లు తెలుస్తోంది ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు మరింత బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు మొత్తంగా 21 అంశాలు అజెండా ఏపీ కేబినెట్ సమావేశం జరుగుతుంది ఏప్రిల్ నెల నుంచి ఏపీలో మత్యకార భరోసా అమలు చేయాలని మంత్రి వర్గం నిర?యించింది మరోవైపు వచ్చే విద్యా సంవత్సరం నుండి తల్లికి వందనం పథకాన్ని అమలులోకి తీసుకురావాలని నిర?యం తీసుకుంది అన్నదాత సుఖీభవ పథకం కోసం విధి విధానాలు రూపొందించాలని మంత్రులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు

# ఉగాది నుండి రాష్ట్రంలో పి-4 విధానం అమలుకు చర్యలు





**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్**

**-ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియ పూర్తి చేయండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 06.పల్లె వెలుగు ):రాష్ట్రంలో వచ్చే ఉగాది నుండి పి-4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్) విధానం అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. గురువారం అమరావతి నుండి పి-4 విధానంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకు మారి, డిఆర్ఓ రాము నాయక్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పి-4 విధానాన్నిఅమలు చేయనున్నట్లు తెలి పారు. ముఖ్యంగా సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న పది శాతం మంది పేదరికంలో అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నదే పి-4 విధానం ముఖ్య ఆశయమని ఆయన పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో విధి విధానాల రూపకల్పనకు ప్రజల నుండి సూచనలు,సలహాలు స్వీకరించడంతో పాటు దీనికోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్ను కూడా రూపొం దిస్తున్న ట్లు చెప్పారు. ఇందుకుగాను ప్రతి నియోజకవర్గానికి జిల్లా స్థాయి అధికారిని నోడల అధికారిగా నియమించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో 500 కంప్రెస్ట్ బయోగ్యాస్ ప్లాంట్లుఏర్పాటుకు వెంటనే స్థలాలు గుర్తించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సున్నా పేదరికం- పి4 విధానం, నియోజకవర్గ అభివ ృద్ధి విజన్ ప్రణాళికల తయారీ కోసం నోడల్ అధికారులను నియమించాలని సిపిఓ ను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియ అధిక స్థాయిలో పెండింగ్ ఉందని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీఓలు సర్వేని వేగవంతం చేయాలన్నారు. ప్రగతి కనపరచని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎంఎస్ఎంఈకి సంబం ధించి 650 మంది ఇంకా లాగిన్ కాలేదని సంబంధిత సిబ్బం దికి కూడా షోకాజ్ నోటీసులను జారీ చేయాలని కలెక్టర్ ఆదే శించారు. ఎంప్లాయిస్ హౌస్ హెల్త్ డేటా పూర్తి చేయడంలో వెనుక బడిన సిబ్బందిని వెంటనే సమాయ చేయం చేలా చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ (సిబిజి) ప్లాంట్ల ఏర్పాటు కోసం భూము లను గుర్తించాలని ఆర్డీఓలను సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ వేణుగోపాల్, డీఈఓ జనార్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డీఎల్డీఓ శివారెడ్డి, డిపిఓ జమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఖదిర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న టి జె యు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

యాదాద్రి పల్లె వెలుగు ఫిబ్రవరి 06: బ్యూరో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి కి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎంకే న్యూస్ స్టేట్ బ్యూరో, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖదీర్ జన్మదిన సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. వారితోపాటు మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇంతియాజ్, ఉర్దూ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సుజావుద్దీన్,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్, రెహమాన్,రషీద్, జర్నలిస్టు మహమ్మద్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల 7 , 8 వార్డు లలో వార్డు పర్యటన నిర్వహించిన ఎన్.ఎం.డి ఫిరోజ్






**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 06 .పల్లె వెలుగు** ):నంద్యాల వార్డు పర్యటనలో భాగంగా స్థానిక 7 , 8 వార్డు బాల్కొండ హాల్ , తోట లైన్ నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పర్యటించి ప్రజలు అడిగి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ గారు మాట్లాడుతూ డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని , త్రాగునీరుకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని , వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల్లో తనకు నచ్చిన వారికే పథకాలు నచ్చని వారికీ పథకాలు అందకుండా చేయడం జరిగిందని . వార్డులో క ృంగిపోయిన కరెంటు స్తంభాలు, వేలాడుతూ కరెంటు తీగలు వీధీ దిపాలు లేక రాత్రుల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని . ఇళ్ల మధ్యలో వర్షపు నీరు నిల్వ ఉండటం , కంప చెట్లు ఏపుగా పెరగడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని. అందుకే మన ఊరు మన బాధ్యత అను కార్యక్రమంలో భాగంగా ఎన్ఎండి ఫిరోజ్ వార్డు పర్యటనకు చేరుకోవడంతో వార్డు నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

ఎన్ఎండి ఫిరోజ్ వార్డు మొత్తం ఇంటింటికి తిరిగి ప్రజలను నేరుగా కలుసుకొని వాళ్ళ సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందరరేగా వార్డు ప్రజలు తమ వార్డులో ఉన్న వివిధ సమస్యలను ఎన్ఎండి ఫిరోజ్ గారి ద ృష్టికి తీసుకురావడం జరిగింది. ఎన్ఎండి ఫిరోజ్ గారు ఏళ్ల తరబడిగా నెలకొన్న కఠిన సమస్యల గురించి ప్రభుత్వ అధికారులతో అక్కడికక్కడే చర్చించి వాటిని త్వరతగతిన పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయ్యాలని రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి ద ృష్టికి తీసుకువచ్చి వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా క ృషి చేస్తానని తెలిపారు. అలాగే ఎంతో మంది అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందకపోవడంతో సచివాలయ సిబ్బందికి వాటి పై తక్షణం నివేదిక అందించాలని తెలపడం జరిగిందన్నారు. వార్డు ప్రజలు మమ్మల్ని ఇంతలా ఆదరించిన వారి సమస్యలను పరిష్కారం చేసేందుకు కచ్చితంగా క ృషి చేస్తామని తెలిపారు.

**8 వార్డు సచివాలయని సందర్శించిన ఎన్ఎండి ఫిరోజ్**

నంద్యాల టౌన్ 8వ వార్డు ఉప్పరపేట నందు నూతనంగా ప్రారంభమైన సచివాలయాన్ని వార్డు పర్యటనలో భాగంగా సందర్శించడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు . ఈ సందరరేగా ఫిరోజ్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని సచివాలయాన్ని సందర్శించడం జరిగిందని అదేవిధంగా ఇక్కడికి వచ్చేటువంటి ప్రజలకు సౌకర్యంగా ఉందో లేదో అని అక్కడ ఉన్నటువంటి ప్రజలని అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు సచివాలయానికి వచ్చిన వారి సమస్యలను ఎంత తొందర వీలైతే అంత తొందరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో 8వ వార్డు టిడిపి ఇన్చార్జ్ ఉప్పర సురేష్ కుమార్ , ఉప్పరి సుబ్రిక్ , మాజీ కౌన్సిలర్ రవి కుమార్ , గోవింద నాయుడు , పసుపులేటి నారాయణ , చింటూ మరియు వార్డు నాయకులు కార్యకర్తలు ప్రజలు మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.





## ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

**సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ భేటీ**

**సమావేశం వివరాలు మీడియాకు తెలిపిన మంత్రి పార్థసారథి**

**రిజిస్ట్రేషన్ల కోసం అడ్వాన్స్ టైమ్ స్లాట్**

**రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డైనమిక్ క్యూ మేనేజ్ మెంట్**



**అమరావతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 .పల్లె వెలుగు** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు తెలిపారు. ఏపీ నాలెడ్జ్ సొసైటీ కెపాసిటీ బిల్డింగ్-2025కి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. గతంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం ఉండేదని, ఇప్పుడు కేంద్రం పాలసీలకు తగినట్టు ఏపీ రాజధాని అమరావతిలో అలాంటి సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా పారిశ్రామికవేత్తలను ఆదుకునేలా ఎంఎస్ఎంఈ విధానంలో మార్పులకు ఆమోదం లభించిందని తెలిపారు. విద్యుత్ సహా పలు విభాగాల్లో ఇండస్ట్రియలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదించినట్టు వివరించారు. "కోరమాండల్ సంస్థ కోరిన రాయితీ అంశానికి ఆమోదం తెలిపాం. తిరుమలలోని లడ్డూ తయారీ పోటులో 15 మంది సూపర్ వైజర్ల నియామకానికి ఆమోదం లభించింది. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని రైతులకు పరిహారంపైనా నిర?యం తీసుకున్నాం. బాధిత రైతులకు ఎకరానికి రూ.8 లక్షలు ఇచ్చేందుకు క్యాబినెట్ నిర?యించింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల కోసం అడ్వాన్స్ టైమ్ స్లాట్ పెడుతున్నాం. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డైనమిక్ క్యూ మేనేజ్ మెంట్ ఏర్పాటు చేస్తాం. పేదలకు ఇళ్ల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం ఏమీ పట్టనట్టు వ్యవహరించింది. కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాం. పోలవరం నిర్వాసితుల ఇళ్లు త్వరగా పూర్తిచేయాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విద్యుత్ భారం ప్రజలపై పడకూడదని సీఎం చెప్పారు" అని మంత్రి పార్థసారథి వివరించారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-డివైఎఫ్ఐ**




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 06. .పల్లె వెలుగు** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక నంద్యాల పట్టణంలోని ఏ. ఎస్.పి కార్యాలయంలో డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం పోస్టర్స్ ను ఏ.ఎస్.పి మందా జావలి ఆలాన్ గారితో డివైఎఫ్ఐ నాయకులు పోస్టర్ ను విడుదల చేయించారు. ఈ సందరరేగా ఏ.ఎస్.పి మందా జావలి ఆలాన్ మాట్లాడుతూ ఇప్పుడున్న యువత డ్రగ్స్, గంజాయి కు అలవాటు అవుతున్నారు.దీనివలన వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అలాగే వారి కుటుంబాలు కూడా ఇబ్బందుల పడుతున్నారు. అందుకని యువత ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని మంచి భవిష్యత్తుకు అడుగులు వేయాలని వారు అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్న డివైఎఫ్ఐ కమిటీ వారికి అభినందనలు తెలిపారు.అలాగే డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధు శేఖర్ లు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు, అభివ ృద్ధి యువతపై ఆధారపడి ఉందని, డ్రగ్స్ బారినపడి చెడిపోకుండా ఉండాలని వారు అన్నారు. దేశం లో వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేదస్సు, నైపుణ్యం అవసరమని దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువతలో ఉన్నాయని, మార్పు రావాల్సింది యువతలో మార్పు తేవాల్సింది కూడా యువతనేనని వారన్నారు. కానీ నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్ష ణను, శక్తి సామర్థ్యాలను కోల్పోయి నిర్వీరమై పరిస్థితి ఉందని వారన్నారు. గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలు వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతుందన్నారు.యువతను మత్తులో ముంచి చిత్తూ చేసే గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని వారన్నారు. గంజాయి, డ్రగ్స్ తీసుకోవడం వల్ల అనర్థాలకు, అరాచకాలకు, హత్యలకు ప్రేరణగా నిలుస్తాయని వారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడకం వంటి మత్తు వ్యసనాలకు దూరంగా చేయడం ద్వారా సమాజం బాగు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సాయి, మార్బ్ స్టీవెన్, పాల్గొన్నారు.

## సదయ్యను పరామర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



**మొగుళ్లపల్లి (జయశంకర్ భూపాలపల్లి జిల్లా): ఫిబ్రవరి 6 పల్లె వెలుగు** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ సభ్యులు దయ్యాల సదయ్య తండ్రి దయ్యాల రాజయ్య గారు ఇటీవల మ ృతి చెందగా వారి స్వగ్రామమైన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి మండలం మెట్ పల్లిలో వారి కుటుంబాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుమారులైన దయ్యాల సదయ్యను మరియు అతని సోదరున్ని పరామర్శించారు. తండ్రిగారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుండ్ర కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాండ్ల రవీందర్ గౌడ్, నాయకులు శ్రీకాంత్, క్రాంతి కుమార్, మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు మెరుగు సురేష్, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాజకుమార్, మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు సంగి రవి, చంద్రమౌళి, ములుగు జిల్లా సంయుక్త కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**-సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు**

**-ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి**



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 06 . పల్లె వెలుగు** పట్టణంలో రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు వేలాదిమంది అర్జీదారులతో ర్యాలీగా వచ్చి డిప్యూటీ తహశీల్దారు రామ సంజీవయ్యకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

**ఈ ర్యాలీ కార్యక్రమం సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న హాజరయ్యారు. ఈ సందరరేగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడులు మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలివ్వాలని గతంలో అనేకసార్లు అర్హులైన వారితో వ్యక్తిగత అర్జీలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. గత ఐదేళ్లు పాలించిన జగన్ రెడ్డి రాష్ట్రంలో 30 లక్షల ఇల్లు నిర్మిస్తామని రాబోయే కాలంలో ఇంటి స్థలాలు ఇల్లు అడిగే పేదవారు లేకుండా చేస్తానని వాగ్దానం చేసి చేతులెత్తేసాడని ఆరోపించారు. పేదలను మరింత పేదవారిని చేసి గద్దె దిగిపోయాడని విమర్శించారు.తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రెండు సెంట్లు, మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల అని చెప్పి ఇంతవరకు దాని గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు, సిపిఐ సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ లు మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ వారు వందల ల్, వేల ఎకరాలు ప్రభుత్వ భూములు, దేవాలయ భూములు, వక్ఫ్ బోర్డు భూములు ఆక్రమించుకుంటున్నా ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలకు రెండు సెంట్ల స్థలం ఇవ్వడానికి అధికారులకు గానీ నాయకులకు గాని చేతులు రావడం లేదన్నారు. ఈరోజు నుండి ప్రభుత్వానికి ఆరు నెలల గడువు ఇస్తున్నామని, పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో ఇల్లు లేని నిరుపేదలతో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామని ఈ సందరరేగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు లక్ష్మి దేవి, మాలన్ బి సుశీలమ్మ మున్ని, ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, గోస్పాడు మండల సిపిఐ కార్యదర్శి హరినాథ్, మహానంది మండలం కార్యదర్శి సామేలు బేతంచర్ల మండల కార్యదర్శి భార్గవ్ సిపిఐ శాఖ కార్యదర్శి లో నంద్యాల పట్టణంలోని , వేలాదిగా అర్జీదారులు పాల్గొనడం జరిగింది.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

## 17 మోటర్ సైకిళ్ళు సీజ్

**-వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి**



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 06. పల్లె వెలుగు**:నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల ఎస్డిపిఓ మంద. జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల పట్టణంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలు ఉపయోగించి నేరస్తులు ఏదైనా నేరం చేస్తారనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని ఈ సందరరేగా నంబర్ ప్లేట్ లేని 17 మోటార్ సైకిల్ లను సీజ్ చేయడం జరిగిందని తెలియజేశారు. కావున ప్రజలు ఎవరైనా నంబర్ ప్లేట్ లేని మోటార్ సైకిళ్ళు ,ఆటో లు మరి ఏ ఇతర వాహనాలను నడపరాదని పోలీస్ వారి సూచనలను ఎవరు ఉల్లంఘించిన సదరు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com